


# భద్రాద్రిలో నేడు శబరి స్మృతి యాత్ర

**శ్రీరామ దర్శనంతో పునీతం కానున్న భక్తుల జన్మధన్యం**

**నేడు ప్రత్యేక పూజలు.. ఫలహార నైవేద్యాలు.. భక్తులకు ప్రసాద వితరణ**

భద్రాచలం, అక్టోబర్ 25 (ప్రభాతవార్త):


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 26, అక్టోబర్ 2026 16 పేజీలు


**రాష్ట్రంలో 15 లక్షల బోర్లలో అడుగంటిన నీరు**

**రైతులు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి పొంగులేటి**

**నవంబర్ 1న ఢిల్లీలో 'ఓట్ బచావో.. దేశ్ బచావో' సభకు తెలంగాణ నుంచి 20 వేల మంది**





## ఎల్‌నినో ప్రభావం కారణంగా

# రెండో పంట వేయొద్దు

కొత్తగూడెం, అక్టోబర్ 25 ప్రభాతవార్త: సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉన్నందున రైతులు రెండో పంట సాగు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో సుమారు 34 లక్షల బోర్లు ఉండగా, ఇప్పటికే 15 లక్షల బోర్లలో నీరు అడుగంటిందని వెల్లడించారు. ఆదివారం చుంచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అధ్యక్షతన నిర్వహించిన పార్టీ సన్నాహక సమావేశంలో మంత్రి మాట్లాడారు.

**పేదల ఇళ్లతో కమిషన్లు రావు.. కాళేశ్వరంతోనే వస్తాయా?**

గత ప్రభుత్వ పాలనపై మంత్రి విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కమిషన్లకు ప్రాధాన్యమిచ్చారని, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తే ఎలాంటి కమిషన్లు రావనే ఉద్దేశంతోనే గత పాలకులు పేదల ఇళ్ల నిర్మాణాన్ని నిరక్ష్యం చేశారని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో తొలి విడతలో రెండున్నర లక్షలు, రెండో విడతలో మరో రెండున్నర లక్షల ఇళ్లతో పాటు హైదరాబాద్‌లో లక్ష ఇళ్లను మంజూరు చేసినట్లు వివరించారు.

**రాష్ట్రంలో 75 వేల ఉద్యోగాలు.. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యం**

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నామని మంత్రి తెలిపారు. పెన్షనర్ల బకాయిల్లో రూ.6 వేల కోట్ల మేర చెల్లింపులు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు 75 వేల ఉద్యోగాలు

2వ పేజీలో...



# దుమ్ముగూడెం వద్ద ఒక టీఎంసీ గోదావరి జలాల నిల్వే లక్ష్యం

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఆనకట్టపై ఒక మీటర్ ఎత్తున ఇసుక బస్తాలను ఏర్పాటు చేయాలి**

**అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి వద్ద దుమ్ముగూడెం ఆనకట్టను పరిశీలించిన మంత్రి తుమ్మల**

అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 25:

రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా గోదావరి జలాలను సమర్థవంతంగా ఒడిసిపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా అశ్వాపురం మండలంలో ఉన్న దుమ్ముగూడెం ఆనకట్టపై ఒక టీఎంసీ నీటిని నిల్వ చేసేలా పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల



2వ పేజీలో...

# కొణిజర్ల కేంద్రంలో..కమీషన్ల రాజ్యం..?

**లక్షకి వెయ్యి కమీషన్ ఇస్తేనే సరి..?**

**లేదంటే బరాబర్.. ఫైలు కదలదు...!**

**ప్రజలు, ప్రజా ప్రతినిధులు,నాయకులకు చుక్కలు చూపిస్తున్న వైనం..**

**అంతా మా ఇష్టమేనంటు చట్టానికి వక్ర భాష్యం..?**

**అధికారుల ఆదేశాలను సైతం బుట్టదాఖలు..!**

**తీరు మార్చుకోకపోతే, రోడ్డెక్కి నిరసన చేస్తామంటున్న ప్రజలు, ప్రజాప్రతినిధులు..**

కొణిజర్ల అక్టోబర్ 25 ప్రభాతవార్త:

ప్రభుత్వాలైనా, పాలకులైనా, పాలనాధికారులైనా.. ప్రజల, బాగో గులు తీర్చేలా సేవలు అందిస్తూ మెరుగైన గ్రామాలు, పట్టణాల




# బీటీపీఎస్‌లో ప్రమాదం

**కార్మికుడు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 25:

భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం (బీటీపీఎస్)లో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. బీహెచ్‌ఈఎల్ సబ్ కాంట్రాక్ట్ సంస్థ సిస్కాన్ పరిధిలో సివిల్ పనులు జరుగుతుండగా, సిమెంట్ మిశ్రమాన్ని పైకి తరలించే కాంక్రీట్ యంత్రం లిఫ్ట్ రోప్ ఒక్కసారిగా తెగిపడింది. ఈ ఘటనలో పనుల్లో ఉన్న ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి.

2లో...

# కీచకుడిగా మారిన గురువు కథనంతో కంగారు

**బ్రోకరిజం చేసిన నేతకు బైర్లు కమ్మిన వైనం..**

**సంఘం బాధ్యతలు.. రాజకీయ ఆశయాలు.. ప్రాధాన్యం దేనికి?**

**సంఘం నేత రాజకీయ భవిష్యత్తుకి ఆటంకం కలుగుతుందేమోనని ఆందోళ?**

**ఎన్నికల సమయంలో టీచర్ ఉద్యోగానికి రాజీనామా.. తర్వాత డ్రామా..**



ఇల్లందు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

2లో...

# ఎల్‌నినో ప్రభావంతో రెండో పంట వేయొద్దు

మొదటి పేజీ తరువాయి..

కల్పించిందని, మరో 15 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసిందని చెప్పారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూ.73 వేల కోట్ల నిధులు కేటాయించినట్లు వివరించారు. రైతులకు రుణమాఫీ, సన్నధాన్యానికి బోనస్ వంటి పథకాల ద్వారా వ్యవసాయ రంగానికి అండగా నిలుస్తున్నామని తెలిపారు.

**13 కోట్ల ఓట్ల తొలగింపు దుర్మార్గం**

దేశంలో ఓటు హక్కు పరిరక్షణ కీలకమని మంత్రి పొంగులేటి అన్నారు. ఓట్ల తొలగింపు పేరుతో దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓట్లను తొలగించారంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ఎన్నికల సంఘంపై విమర్శలు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న 'ఓట్ బచావో.. దేశ్ బచావో' కార్యక్రమానికి తెలంగాణ నుంచి 20 వేల మంది కార్యకర్తలను తరలించనున్నట్లు వెల్లడించారు.

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను ఈ నెల 31వ తేదీలోగా పూర్తి చేయాలని పార్టీ నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జులకు మంత్రి సూచించారు. గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలని ఆదేశించారు. ఓటు హక్కు పరిరక్షణ, ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, తెల్లం వెంకటరావు, డిప్యూటీ మేయర్ లలితకుమారి, కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, ఊకంటి గోపాలరావు, తాళ్లూరి బ్రహ్మయ్య, జడ్పీ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, కార్పొరేటర్లు, సర్పంచులు, కౌన్సిలర్లు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం వద్ద ఒక టీఎంసీ గోదావరి జలాల నిల్వే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఆయన ఆదివారం అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి పరిధిలోని దుమ్ముగూడెం ఆనకట్టను భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అమ్మగారిపల్లి నుంచి దుమ్ముగూడెం వరకు పడవలో ప్రయాణించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించారు. గోదావరిలో వేసవిలో నీటి ప్రవాహం గణనీయంగా తగ్గే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ఆనకట్టపై సుమారు ఒక మీటర్ ఎత్తున ఇసుక బస్తాల పొరలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు రోజుకు 10 వేల నుంచి 15 వేల బస్తాలు అమర్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని, దీనికోసం సుమారు లక్షన్నర ఇసుక బస్తాలు అవసరమవుతాయని తెలిపారు. పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా అదనపు కార్మికులను, పడవలను సమకూర్చాలని, ఎగువ ప్రాంతాల నుంచి ప్రవాహం పెరిగినా తట్టుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భద్రాచలంతో పాటు పరిసర ప్రాంతాల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ, అమ్మగారిపల్లి సర్పంచ్ కవిత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కీచకుడిగా మారిన గురువు కథనంతో కంగారు

**బ్రోకరిజం చేసిన నేతకు బైర్లు కమ్మిన వైనం..**

**సంఘం బాధ్యతలు.. రాజకీయ ఆశయాలు.. ప్రాధాన్యం దేనికి?**

**సంఘం నేత రాజకీయ భవిష్యత్తుకి ఆటంకం కలుగుతుందేమోనని ఆందోళ?**

**ఎన్నికల సమయంలో టీచర్ ఉద్యోగానికి రాజీనామా.. తర్వాత డ్రామా..**




ఇల్లందు, అక్టోబర్ 25, ప్రభాతవార్త: సమాజానికి మార్గదర్శకం కావాల్సిన గురువే కామాంధుడిగా మారి ఓ విద్యార్థిని పట్ల అత్యంత అసభ్యంగా ప్రవర్తించిన ఉదంతం ఇల్లందులో అగ్గిరాజేసింది. ఈ రాక్షసకృత్యంలో నిందితుడికి శిక్ష పడేలా చేయాల్సిన ఓ ఉపాధ్యాయ సంఘం పెద్దే... కీచక గురువును కాపాడేందుకు మధ్యవర్తిగా రంగంలోకి దిగడం ఉపాధ్యాయ లోకాన్ని తలదించుకునేలా చేస్తోంది. తప్పు చేసిన మృగాడిని వదిలేసి, బాధితురాలికి డబ్బులిచ్చి నోరు మూయించాలనే అనైతిక, కుట్రపూరిత పంచాయితీకి వెళ్లిన ఆ నేత... రాష్ట్రవ్యాప్తంగా తాను సంపాదించుకున్నానని అనుకుంటున్న పరపతిని, పరువును ఒక్క దెబ్బతో రోడ్డుకీడ్చారు. దీంతో బ్రోకరిజం చేసిన ఆ ఉపాధ్యాయ సంఘం నాయకుడికి బైర్లు కమ్మినట్లయింది.

**రాజకీయ ఆశయాల ముసుగులో అనైతిక బరితెగింపు!**

బోధనా వృత్తిని కేవలం మెట్లుగా వాడుకుంటూ, రాజకీయాలపైనే సర్వస్వాన్ని ఆశించే ఆ నేత తీరు చూస్తుంటే విస్మయం కలుగుతోంది. ఎమ్మెల్యే కావాలనే తన చిరకాల రాజకీయ కోరికను నెరవేర్చుకోవడానికి అనాలోచిత పంచాయితీలు చేస్తూ, కామాంధులకు కొమ్ముకాస్తున్న ఆయన తీరుపై ప్రజల నుంచి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తమవుతోంది. నీతినిజాయితీలు నేర్పాల్సిన ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ, అభం శుభం తెలియని మైనర్ బాలికల జీవితాలతో చెలగాటమాడే నీచులను వెనకేసుకొస్తుంటే... ఆ గుంటనక్క రాజకీయ భవిష్యత్తు మున్ముందు ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రజాక్షేత్రంలో రాణించాలనుకునే వ్యక్తి సమాజం అసహ్యించుకునే నేరాలకు అండగా నిలవడం ఆయన రాజకీయ సమాధికి ఆయనే పునాది వేసుకోవడమే అవుతుంది.

**రాజీనామాల డ్రామాలు.. వెనకదారులు..**

ఈ సంఘ నేత బరితెగింపు వెనుక మరో చీకటి కోణం కూడా బట్టబయలవుతోంది. ప్రతిసారీ ఎన్నికల సమయం రాగానే హడావుడిగా ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడం, రాజకీయాల్లో ఓటమి పాలైన లేదా పార్టీ టికెట్ దక్కకపోయేసరికి తోకముడుచుకుని మళ్లీ అదే ఉద్యోగంలోకి వచ్చి చేరడం ఆయనకు పరిపాటిగా మారింది. అసలు చట్టబద్ధంగా ఒక ప్రభుత్వ ఉద్యోగి తన పదవికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వెళ్లిన తర్వాత, తిరిగి అదే విధుల్లోకి ఎలా ప్రవేశిస్తున్నారు? ఏ నిబంధనల ప్రకారం ఈ అడ్డదారులు సాధ్యమవుతున్నాయి? అనేది నేటికీ అధికారులకు, సామాన్యులకు అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది. ఒకవైపు ప్రభుత్వ నిబంధనలను తన స్వార్థానికి వాడుకుంటూనే, మరోవైపు నైతిక విలువలను తుంగలో తొక్కడం ఆయన నైజాన్ని ఎత్తిచూపుతోంది.

ఉపాధ్యాయుల నిజమైన సమస్యలపై పోరాడాల్సిన సంఘం అధ్యక్ష స్థానంలో ఉండి, అవినీతిపరులను, అక్రమార్కులను, చివరికి చిన్నారుల పట్ల మృగాలలా ప్రవర్తించే కామాంధులను కాపాడటమే తన పరమ ధర్మంగా పెట్టుకోవడం ఆ సంఘం పరువును బజారుకీడ్చింది. స్వార్థ రాజకీయ ఆశయాల కోసం పదవిని అడ్డం పెట్టుకుని విలువలను తాకట్టు పెడుతున్న ఈ నేత తీరును చూసి స్వయంగా ఆయన సొంత సంఘ నాయకులు, ఉపాధ్యాయులే అసహ్యించుకుంటున్నారు. ఇప్పటికైనా ఈ అనైతిక పోకడలకు స్వస్తి చెప్పకపోతే, ఆ సంఘం నేత రాజకీయ జీవితం కాదు కదా, కనీసం సమాజంలో తలెత్తుకుని తిరిగే అర్హత కూడా కోల్పోవాల్సి వస్తుంది!



# బీటీపీఎస్‌లో ప్రమాదం

మొదటి పేజీ తరువాయి..

ఈ ప్రమాదంలో గాయపడిన వారిని వెంటనే చికిత్స నిమిత్తం మణుగూరులో ఆసుపత్రికి తరలించగా, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన డి. కుమిరే (32) అనే కార్మికుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరు కార్మికులు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు మణుగూరు సీఐ పాటి నాగబాబు తెలిపారు.

కాగా ప్లాంట్‌లో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు, తోటి కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మృతుడి కుటుంబానికి తగిన న్యాయం చేసి, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తున్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

**-ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల వినూత్న నిరసన**

**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** తమ డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారానికి 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు ఆరోగ్య కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తూ ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందిస్తున్న ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. 5శాతం వార్షిక ఇంక్రిమెంట్, మహిళలకు 180రోజుల ప్రసూతి సెలవులు, ఈహెచ్ఎస్ హెల్త్ ఇన్సూరెన్స్ తదితర డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే సంబంధిత అధికారులతో చర్చించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమాకర్, శ్రీకాంత్, వసుమతి, సబితారాణి, వాణి, మమత, సుజాత, నర్సింహా, స్వప్న, మలిత, అనిల్, నవీన్, పవన్, శేషాద్రి, వనిత, సునిత, అరుణ, జ్యోతి, సరిత, లలిత, విజయ, ప్రమీల, పద్మ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డిమందు తాగి వ్యక్తి మృతి

**మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** గడ్డిమందు తాగి ఎంజీఎంలో చికిత్స పొందుతూ వ్యక్తి మరణించిన సంఘటన మండలంలోని సింగారం శివారు ఇస్లావత్ తండాలో చోటుచేసుకుంది. మృతుని తల్లి ఇస్లావత్ బద్రి ఇచ్చిన పిర్యాదుమేరకు తన పెద్దకుమారుడు ఇస్లావత్ శ్రావణ్(19) కులీ పనులు చేస్తూ జీవనం సాగించేవాడని వచ్చే డబ్బులు సరిపోకపోవడంతో కూల్‌డ్రింక్‌లో గడ్డిమందు కలుపుకొని తాగగా చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించినట్లు తెలిపారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మరణించినట్లు పిర్యాదు పెర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న హెడ్‌కానిస్టేబుల్ అజయ్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పిఆర్‌సి అమలు చేయాలి

**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తక్షణమే పిఆర్‌సిని అమలు చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత కోరారు. ఆదివారం టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బిక్షపతి అధ్యక్షతన శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ తక్షణమే పిఆర్‌సి అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. టిజీఈ జెఏసికి ఇటీవల కాలంలో ఇచ్చిన హామీ మేరకు పిఆర్‌సి కమిటీ నివేదిక ఇప్పటి వరకు తెప్పించుకోకపోవడం బాధాకరం అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, మంచు శ్రీశైలం, సువర్ణ, ఉపేందర్, సాయిబాబా, కిషన్, విష్ణువర్ధన్, వీరయ్య, గిరిజతో పాటు 150మందికి పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీటీపీఎస్‌లో ప్రమాదం
# కార్మికుడు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 25:**

భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం (బీటీపీఎస్)లో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. బీహెచ్ఈఎల్ సబ్ కాంట్రాక్ట్ సంస్థ సిస్కన్ పరిధిలో సివిల్ పనులు జరుగుతుండగా, సిమెంట్ మిశ్రమాన్ని పైకి తరలించే కాంక్రీట్ యంత్రం లిఫ్ట్ రోప్ ఒక్కసారిగా తెగిపడింది. ఈ ఘటనలో పనుల్లో ఉన్న ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి.

ఈ ప్రమాదంలో గాయపడిన వారిని వెంటనే చికిత్స నిమిత్తం మణుగూరులో ఆసుపత్రికి తరలించగా, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన డి. కుమిరే (32) అనే కార్మికుడు చికిత్స పొందుతూ



మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరు కార్మికులు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు మణుగూరు సీఐ పాటి నాగబాబు తెలిపారు.

కాగా ప్లాంట్‌లో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని



స్థానికులు, తోటి కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మృతుడి కుటుంబానికి తగిన న్యాయం చేసి, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తున్నారు.

# సత్తుపల్లిలో అయ్యప్పలు సందడి ప్రారంభం....

## ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు.

**.. సత్తుపల్లి అక్టోబర్ 25 ప్రభాతవా ర్త**



సత్తుపల్లిలో అయ్యప్పల స్వాముల సందడి ప్రారంభమైంది. సత్తుపల్లి పట్టణంలోని జె.వి.ఆర్ పార్క్ సమీపంలో శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం నందు ఆదివారం సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ శ్రీమతి రెహానా బేగం కమల్ పాషా దంపతులు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం పట్టణానికి చెందిన ప్రముఖులు చింతలపాటి సత్యనారాయణ, ఉష దంపతులు ముందుకొచ్చితొలి రోజున దాదాపు 500 మంది దీక్ష దారులకు మహా అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. మండల దీక్షకు మాలలు ధరించిన అయ్యప్పలకు శ్రీ హరి హరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం 11వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం అయ్యప్పలకు ఏర్పాటు చేసే మహా అన్న ప్రసాదం ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నట్టు ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు, ఆలయ అధ్యక్షులు ద్రోణం రాజు మల్లికార్జునశర్మ, దోసపాటి అమరలింగేశ్వర రావు లు తెలిపారు. మహా అన్న ప్రసాదాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహ్నా కమల్ పాషా, దంపతులు ప్రారంభించి స్వయంగా దీక్ష దారులకు వడ్డించారు. శ్రీ హరిహర ఆత్మజ అయ్యప్ప దేవాలయంలో దాతల సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటలాగా ఈ ఏడాది కూడా అయ్యప్ప స్వాములకు 60 రోజుల పాటు అన్నప్రసాద కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు వారు తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షులు దోసపాటి అమరలింగేశ్వర రావు శేష వస్త్రంతో అతిధులైన మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, కాంగ్రెస్ నాయకు లు మహమ్మద్ కమల్ పాషా లను సత్కరించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ విరివాడ అపర్ణ నాగభూషబం, హాకింపాషా, శ్రీనివాస్, రాము, ఆలయ కమిటీసభ్యులుఉపాధ్యక్షుడు దురిశేటి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి పోలిశెట్టి శివకుమార్, అన్నదాన కమిటి ఇంచార్జ్ భీమిశెట్టి శ్రీనివాసరావు, రావి నాగేశ్వరరావు, వడ్లపట్ల ఫణి కుమార్ , గాధంశెట్టీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐకేఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**తల్లాడ అక్టోబర్ 25 ప్రభాతవార్త**

తల్లాడ మండలం కలకోడిమ గ్రామంలో తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో అఖిల భారత రైతు సంఘం (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండలో జరిగే ఈ మహాసభలకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ, 1936లో స్థాపించబడిన అఖిల భారత రైతు సంఘం నాటి నుంచి నేటి వరకు రైతుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. పెట్టుబడిదారీ విధానాల ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రైతులు పోరాటాల ద్వారా సాధించుకున్న



చట్టాలను బలహీనపరుస్తూ, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా రైతు వ్యతిరేక విధానాలను అమలు చేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పక్కన పెట్టారని విమర్శించారు. ప్రస్తుతం నల్లగొండ గడ్డపై జరుగుతున్న రైతు సంఘం జాతీయ మహాసభలకు రైతులు తమ వంతు ఆర్థిక సహకారం అందించాలని ఆయన కోరారు. మహాసభల సందర్భంగా నిర్వహించే బహిరంగ సభలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో రైతాంగ సమస్యలపై చర్చించి, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకుని, రాబోయే పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం డివిజన్ కమిటీ సభ్యులు సేలం సత్యనారాయణ రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కళ్యాణపు కృష్ణయ్య, నల్లమోతు మోహన్ రావు, అయినాల రామలింగేశ్వర రావు, పులి కృష్ణయ్య, ఆదూరి జీవరత్నం, కొమ్మినేని ఆదినారాయణ, చల్లా నాగేశ్వరరావు, వడ్డే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి
## కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్

**కల్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవా ర్త**



సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్‌ఆ దేశానుసారం ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి పట్టభద్రులు తమ పేరును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఓటు నమోదు కౌంటర్ ను కల్లూరు మున్సిపల్ ఆఫీసులో ప్రారంభించడం జరిగిందని కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ తెలిపారు. 2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులు అని, డిగ్రీ మెమో, ఆధార్ కార్డు, ఫొటో, మొబైల్ నంబర్ వివరాలతో ఫారం18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నవంబర్ 6, 2026 దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ అని పేర్కొంటూ, గడువు ముగిసేలోపే అర్హులైన పట్టభద్రులందరూ తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు.

## మిట్టగూడెం వద్ద ఆర్టీసీ బస్సులో ఉద్రిక్తత లేడీ కండక్టర్‌కు తీవ్ర గాయాలు.

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 25:**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మిట్టగూడెం ప్రాంతంలో ఆర్టీసీ బస్సులో చోటుచేసుకున్న ఘటన కలకలం రేపింది. మణుగూరు లో బస్సు ఎక్కిన ఓ ప్రయాణికురాలి వెంట ప్రయాణిస్తున్న బాలుడికి టికెట్‌కు డబ్బులు చెల్లించాలని కండక్టర్ కోరడంతో వివాదం తలెత్తినట్లు సమాచారం. అనంతరం ప్రయాణికురాలు మిట్టగూడెం స్టాప్ వద్ద దిగే క్రమంలో మరోసారి జరిగిన ఘర్షణలో ప్రయాణికురాలు కండక్టర్ ప్రవల్లికను నెట్టివేయడంతో క్రింద పడిపోయి తీవ్ర గాయాలయినవి. ప్రయాణికురాలికి, కండక్టర్‌కు మధ్య జరిగిన ఈ ఘటనతో బస్సులో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గాయపడిన కండక్టర్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ ఇచ్చిన పిర్యాదు మేరకు అశ్వాపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఫెర్టిలైజర్ షాపులో భారీ చోరీ.

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 25:**



అశ్వాపురం మండలం జగ్గారం క్రాస్ రోడ్ వద్ద గల ఆంజనేయ ఫెర్టిలైజర్ షాప్ లో శనివారం రాత్రి భారీ చోరీ జరిగినట్టు, ఈ సందర్భంగా 2,80,000 నగదు దొంగిలించబడినట్లుగా నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజు లాగానే శనివారం సాయంత్రం కూడా షాపు నిర్వాహకులు షాప్ కు తాళం వేసి ఇంటికి వెళ్లారు. ఆదివారం ఉదయం షాప్ దగ్గరికి వచ్చి చూడగా షాప్ తాళాలు పగలగొట్టి ఉండటంతో యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇట్టి చోరీకి సంబంధించిన విషయంలో అశ్వాపురం సిఐ సిహెచ్ ఎల్లయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీమ్ తో వివరాలు సేకరించారు. ఫెర్టిలైజర్ షాప్ లో శనివారం రాత్రి జరిగిన ఈ దొంగతనం అశ్వాపురం మండలంలో భారీ ఎత్తున కలకలం లేపింది. యజమాని దర్యాప్తు మేరకు అశ్వాపురం సిఐ సిహెచ్ ఎల్లయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బి.సి.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

### శరత్ మ్యాక్సివిజన్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం
### ప్రతి నెల చివరి ఆదివారం మెడికల్ క్యాంపు నిర్వహణ

భద్రాచలం,ప్రభాతవార్త:

పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో బండారు చంద్రరావు (బి.సి.ఆర్.) ట్రస్ట్ నిర్వహిస్తున్న వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైస్‌చైర్మన్ చల్లగుళ్ల నాగేశ్వరరావు అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య పరీక్షలు చేయించుకోలేని వారికి ఇటువంటి శిబిరాలు ఎంతో అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. భద్రాచలంలో ఆదివారం బి.సి.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడవ నెల వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, నిర్వాహకులను అభినందించారు.ప్రజారోగ్యమే లక్ష్యంగా సేవలుప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా బి.సి.ఆర్. ట్రస్ట్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. పెరుగుతున్న వైద్య ఖర్చుల నేపథ్యంలో సామాన్యులకు తక్కువ వ్యయంతో వైద్య పరీక్షలు, మందులు అందించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా మధుమేహం, రక్తపోటు సమస్యలతో




బాధపడేవారు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుంటూ వైద్యుల సూచనల మేరకు మందులు వాడాలని సూచించారు. ఈ నేపథ్యంలో బి.సి.ఆర్. ట్రస్ట్ కేవలం రూ.100కే నెలకు సరిపడా బీపీ, షుగర్ మందులు అందించడం పేదలకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు.శరత్ మ్యాక్సివిజన్ సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలుశరత్ మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి సౌజన్యంతో వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు చేసి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. వయోవృద్ధులు, మధుమేహంతో బాధపడేవారు కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందాలని నిర్వాహకులు సూచించారు.ప్రతి నెల చివరి ఆదివారం శిబిరంప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రతి నెల చివరి ఆదివారం మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు బి.సి.ఆర్. ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్ బాబు తెలిపారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. శిబిరాలకు సహకరిస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది, శరత్ మ్యాక్సివిజన్ ఆసుపత్రి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.జ్ఞాపకార్థం అల్పాహారం పంపిణీకందుకూరి శంకరాచారి, వరలక్ష్మిల జ్ఞాపకార్థం ఎర్రంశెట్టి వెంకట రామారావు శిబిరానికి వచ్చిన షుగర్ వ్యాధిగ్రస్తులకు అల్పాహారం అందించారు. పేదలకు వైద్య సేవలు అందించడం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య సేవలకు తోడుగా స్వచ్ఛంద సంస్థలు, ట్రస్టులు చేపట్టే కార్యక్రమాలు ప్రజారోగ్య పరిరక్షణకు దోహదపడతాయని అన్నారు.ఈ శిబిరంలో డాక్టర్లు పవన్ కుమార్, నీరజారెడ్డి, తేజస్విని వైద్య సేవలు అందించారు. మారుతి నర్సింగ్ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్ వీరభద్రం, ఫార్మసిస్టులు మల్లికార్జునరావు, గడ్డం నరహరి పాల్గొన్నారు. ట్రస్ట్ నిర్వాహకులు సున్నం గంగా, ఎర్రంశెట్టి వెంకట రామారావు, డి.సీతాలక్ష్మి, కొలగాని రమేష్, నాదెళ్ల లీలావతి, జీవనజ్యోతి, 20వ వార్డు సభ్యురాలు ఇర్ప అనసూయతో పాటు నాగరాజు, అజయ్ కుమార్, భూపేంద్ర, కనకశ్రీ, కోరడ శ్రీనివాస్, గౌతమి, వై.పూర్ణిమ, నాగలక్ష్మి, రామరాజు, దుర్గ, అర్చన, రామకృష్ణ, కొరసా రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు వేగవంతం చేయాలి

### అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించాలి
### ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి

భద్రాచలం, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కాంటెస్టెడ్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల ప్రాంతాలకు చెందిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన




పట్టభద్రులందరూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.గ్రామాలు, పట్టణాల్లోని పట్టభద్రులను గుర్తించి, ఓటరు నమోదు నిబంధనలు, అవసరమైన ధ్రువపత్రాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. నమోదు ప్రక్రియను క్రమబద్ధంగా పర్యవేక్షిస్తూ పట్టభద్రులు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేందుకు సహకరించాలని కోరారు. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల ప్రాంతాల్లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా చేపట్టి, అర్హులైన పట్టభద్రులెవరూ ఓటు హక్కును పొందే అవకాశాన్ని కోల్పోకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, సీనియర్ నాయకులు మానే రామకృష్ణతో పాటు భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## శబరి స్మృతి యాత్రలో ఆదివాసీలకు సముచిత గౌరవం కల్పించాలి!

### ఆదివాసీ భక్తులకు ప్రసాదం, బహుమతులు అందించాలి
### జనాభా నిష్పత్తి ప్రకారం 30 కుటుంబాలకు సన్మానం చేయాలి
### భద్రాచలం ఆదివాసీ సమితి (బీఏఎస్) వినతి

భద్రాచలం కల్చరల్, (ప్రభాతవార్త):

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో అక్టోబర్ 26న నిర్వహించనున్న శబరి స్మృతి యాత్రలో ఆదివాసీ భక్తులకు సముచిత గౌరవం, ప్రాధాన్యత కల్పించాలని భద్రాచలం ఆదివాసీ సమితి (బీఏఎస్) కోరింది. ఈ మేరకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి దామోదరరావు ఆదివారం సమితి ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు.రామభక్తురాలు శబరి భక్తిని స్మరించు కుంటూ నిర్వహించే ఈ యాత్ర ఆదివాసీల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని సమితి పేర్కొంది. ఏజెన్సీ ప్రాంతాల నుంచి వచ్చే ఆదివాసీలు సంప్రదాయ దుస్తులు ధరించి, అడవుల్లో సేకరించిన పుష్పాలు, ఫలాలను స్వామి వారికి సమర్పించడం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ఆనవాయితీ అని గుర్తుచేసింది.యాత్రలో పాల్గొనే ఆదివాసీ భక్తులందరికీ ప్రసాదంతో పాటు జ్ఞాపికలు, బహుమతులు అందించాలని కోరింది. ఆదివాసీ మహిళలకు జాకెట్ పీసులు, పురుషులకు దేవస్థానం తరఫున తువ్వాళ్లు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేసింది.అదేవిధంగా వివిధ ఆదివాసీ తెగలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ మొత్తం 30 కుటుంబాలను సన్మానించాలని కోరింది. ఇందులో 20 కోయ కుటుంబాలు, ఐదు కొండరెడ్డి కుటుంబాలు, ఐదు నాయకపోడు కుటుంబాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని



సూచించింది.శబరి స్మృతి యాత్ర ఆదివాసీల సంప్రదాయాలను గౌరవిస్తూ, స్వామివారి ఆరాధనలో వారిని మరింత భాగస్వాములను చేసే కార్యక్రమమని సమితి ప్రతినిధులు పేర్కొన్నారు. ఆదివాసీల ఆత్మగౌరవం, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ తమ వినతులను సానుకూలంగా పరిశీలించి, తగిన ఏర్పాట్లు చేయాలని దేవస్థానం అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బీఏఎస్ ప్రధాన కార్యదర్శి పాయం రవివర్మతో పాటు తెల్లం రమణయ్య, కొండ్రు వీరస్వామి, వీసాల కృష్ణయ్య, కుంజా సంతోష్, చిచ్చడి సత్యనారాయణమూర్తి, కొండ్రు సుధారాణి, కణితి రాధ తదితరులు పాల్గొన్నారు.




## పి హెచ్ సి లను అభివృద్ధి చేయాలి

### కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా దుమ్ముగూడెం పిహెచ్‌సిని అప్ గ్రేడ్ చేయాలి




దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 25)

దుమ్ముగూడెం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రులైన నరసాపురం దుమ్ముగూడెం పిహెచ్సి లను అభివృద్ధి చేయాలని లోక్ రక్షక్ పార్టీ మండల అధ్యక్షుడు కొండ ప్రమోద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఆదివారం ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలంలోని ప్రజలకు నాణ్యమైన పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేలా లోక్ రక్షక్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థితిగతులపై మాట్లాడుతూ దుమ్ముగూడెం పీహెచ్‌సీలో 24 గంటల వైద్య సదుపాయం ఉన్నప్పటికీ, తగినంత మంది సిబ్బంది లేకపోవడం అరకొర మందుల సరఫరాతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ ఆసుపత్రిని తక్షణమే కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అప్‌గ్రేడ్ చేసి అవసరమైన వైద్యులను సిబ్బందిని నియమించి పరికరాలు పూర్తిస్థాయి మందులు తక్షణమే అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేసారు దుమ్ముగూడెం మండలంలోని నరసాపురం పీహెచ్‌సీ ప్రస్తుతం 12 గంటలు మాత్రమే సేవలందిస్తోంది అత్యవసర సమయంలో ప్రజలు పడుతున్న అవస్థలను దృష్టిలో ఉంచుకొని నరసాపురం ఆసుపత్రిని తక్షణమే 24 గంటల ఆసుపత్రిగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు "ప్రజా ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదని గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యతని దుమ్ముగూడెం నరసాపురం పీహెచ్‌సీ లను ఆధునీకరించి తగినంత సిబ్బందిని నియమించే వరకు లోక్ రక్షక్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని ఆయన తెలిపారు ఈ సమావేశం లో ఆపార్టీ నాయకులు, చర్ల మండల అధ్యక్షుడు జహీరుద్దీన్ భాషా పార్టీ నాయకురాలు చిట్టిమల్ల సుజాత గుర్రాల విజయ్ కుమార్ వెంకటలక్ష్మి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నంబి వాటర్ ఫాల్స్‌లో పడి యువకుడు మృతి

చర్ల, అక్టోబర్ 25,( ప్రభాతవార్త)

మండల పరిధిలోని పాత చర్ల గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు మొర్ల వెంకన్న కుటుంబ సభ్యులు ఆదివారం ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా నంబి వాటర్ ఫాల్స్ ని చూడడానికి కుటుంబ సభ్యులతో వెళ్లినట్లు తెలిసింది ఈ క్రమంలో వాటర్ ఫాల్స్ పైకి ఎక్కి దిగుతుండగా కాలుజారి నీళ్లలో పడి మృతి చెందినట్లు తెలిసింది కాగా మృతి చెందిన మృతి చెందిన మొర్లగిరీష్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. మృతదేహాన్ని ఉసూర్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు సమాచారం

## కళాకారులను సన్మానించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ

ఖమ్మం అక్టోబర్ 25 ప్రభాత వార్త:

కళాకారుల దినోత్సవమును పురస్కరించుకొని కళాకారులను సన్మానించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.అంబేద్కర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు నాగరాజు 35 మంది కళాకారులను సన్మానించినారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు లోకేష్ యాదవ్, బాలాజీ నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయి కుమార్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మాదుమంతల గంగరాజు యాదవ్, కొట్టె రాజశేఖర్, పాటి నర్సయ్య,వేల్పుల మురళి,మద్దినేని రమేష్,గుమ్మా రోశయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# గురుకుల ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడిగా లివింగ్‌స్టన్

## టీఎస్‌యూటీఎఫ్ అనుబంధ విభాగం రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 25, ప్రభాత వార్త :**

మహాత్మా జ్యోతిబా ఫూలే గురుకుల ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడేందుకు కొత్త టీమ్ సిద్ధమైంది. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) ఎంజేపీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా జి. లివింగ్‌స్టన్ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని సంఘం రాష్ట్ర ఆఫీసులో జరిగిన సమావేశంలో 15 మంది సభ్యులతో కూడిన కొత్త రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి, ప్రధాన కార్యదర్శి ఎ. వెంకట్, గురుకులాల విభాగం ఇన్‌ఛార్జ్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన లివింగ్‌స్టన్‌తో పాటు కమిటీ సభ్యులకు పలువురు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. గురుకులాల్లో పనిచేస్తున్న టీచర్ల సమస్యల పరిష్కారం, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం కొత్త కమిటీ గట్టిగా కృషి చేయాలని నాయకులు కోరారు. ఉపాధ్యాయులందరినీ ఏకం చేస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని



పిలుపునిచ్చారు. లివింగ్‌స్టన్ నాయకత్వంలో సంఘం మరింత చురుగ్గా ముందుకు సాగుతుందని నేతలు ధీమా వ్యక్తం చేశారు.




# కాంగ్రెస్ పాలనలో తీవ్ర కష్టాల్లో ప్రజలు



**–పట్టభద్రులు ఓటునమోదు చేసుకోవాలి**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు నీరు, నిధులు, ఉద్యోగాలు అందక తీవ్ర ఇబ్బందుల్లో కూరుకపోయారని బీఆర్ఎస్ పార్టీ మాజీమంత్రి సత్యవతిరాథోడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లాలోని కురవి మండలం పెద్దతండాలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక, సామాన్య ప్రజలకు ఉపాధి లేక, రైతులకు సాగునీరు అందక, ప్రజలకు త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. అక్టోబర్ నెలలో కూడా విద్యుత్ కోతలు, నీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ముందస్తు ప్రణాళికతో సమస్యలు ఎదుర్కొవాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యదోరణి అవలంభిస్తుందన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు సామాన్య ప్రజల జీవితాలను భారంగా మార్చాయని, సన్నబియ్యం ధరలు పెరుగడంతో పేద, మద్యతరగతి కుటుంబాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

**–బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకై కృషిచేయాలి:**

జిల్లాలోని పట్టభద్రులందరూ తప్పకుండా ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకొవాలని సూచించారు. త్వరలో జరుగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీరాంనాయక్, మండలపార్టీ నాయకులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



## కమాన్ బజార్ వెంకటేశ్వర స్వామి దేవస్థానము నందు ఘనంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

**ఖమ్మం కల్చరల్ అక్టోబర్ 25: (ప్రభాతవార్త)**

ఆదివారం నాడు ఖమ్మం కమాన్ బజార్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రార్న్భభ అయినవి. ఈ బ్రహ్మోత్సవాలు 25/10/26 నుండి 31/10/26 వరకు ఖమ్మం ఐరన్ హార్డ్వేర్ !! స్టీల్ మర్చంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. మొదటి రోజున బిందె తీర్థం, ప్రాతా రాధన, సహస్రనామార్చన, ప్రబోధ కి, విశ్వక్సేన్ పూజ, పుణ్యాహ వాచనము, రిత్విక్ గ్వారణము, రక్షా బంధనము, అఖండ దీపారాధన, వాస్తు పూజ, అగ్ని స్థాపన, ప్రజా రోహణం కార్యక్రమంలో ప్రారంభమైనవి. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీ.వీ నరసింహారావు, ఆలయ రేనోవేషన్ కమిటీ ఛైర్మన్ మరియు సభ్యులు, ఐరన్ హార్డ్వేర్ !! స్టీల్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు, వేద పండితులు,ఆలయ సిబ్బంది,మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# కాంగ్రెస్ పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు

**–ఉద్యోగాలు లేవు.. ఉపాధి లేదు.. కరెంటు, నీళ్ల లేవు**

**–మాజీ ఎంపీ మాలోతు**

**మరిపెడ,అక్టోబర్25,ప్రభాతవార్త:**

మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని నవీన్‌రావు గెస్ట్‌హౌస్‌లో చిన్నగూడూరు, సీరోల్ మండలాల బీఆర్ఎస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోతు కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక, ప్రజలకు సక్రమంగా తాగునీరు, విద్యుత్ సరఫరా అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. అక్టోబర్ నెలలో కూడా విద్యుత్ కోతలు, నీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ముందస్తు ప్రణాళికతో సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. గోదావరిలో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రజలకు, రైతులకు అవసరమైన విధంగా వినియోగించలేకపోతున్నారని విమర్శించారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల వల్ల ఏర్పడిన పరిస్థితి అని ఆరోపించారు. ప్రజలకు విద్యుత్, తాగునీరు, సాగునీరు అందించడంతో పాటు నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పట్టభద్రులు ఓటరుగా



నమోదు చేసుకోవాలిరాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి, కేసీఆర్ నాయకత్వంలోని ప్రజారంజక పాలనను తిరిగి తీసుకురావాలని మాలోతు కవిత పిలుపునిచ్చారు. పట్టభద్రులు, విద్యావంతులు, మేధావులు ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, నవంబర్ 6వ తేదీ వరకు వేచి ఉండకుండా గడువులోగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. మహబూబాబాద్ జిల్లాలోని పట్టభద్రులు ఓటు నమోదు ప్రక్రియను బాధ్యతగా తీసుకుని, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఎన్నికల్లో పార్టీ బలాన్ని, ఐక్యతను చాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, సర్పంచులు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మనమత్వం చాటుకున్న బాలు చారిటబుల్ ట్రస్ట్

### అనాధ శవానికి అంత్యయక్రియలు

**ఖమ్మం అక్టోబర్ 25, ప్రభాత వార్త:**



ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ ప్రాంతానికి చెందిన అనాథ శవానికి బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ చిన్న మున్నేరు వైకుంఠ దామంలో ఆదివారం అంత్యయక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. ధీన స్థితిలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి దహన సంస్కారాలు చేసే ఆర్థిక స్థోమత లేకపోవడం తో స్థానిక నాయకులు,మాజీ కార్పొరేటర్లు కొప్పెర నరసింహారావు,దడల రఘు,క్యాబా శ్రీను,గుడిపాటి ముత్యాలు(మెస్ట్రీ),గుడిపాటి నాగేశ్వరరావు, గజ్జల వెంకన్న,కొప్పెర ఉపేందర్,పత్తిపాక శ్రీను,కలిమెల శ్రీను,పాపారావు,చిన్న కొండయ్య,దనాల శ్రీకాంత్ లు నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి అంత్యయక్రియలు చేసే స్థోమత లేదని ట్రస్ట్ చైర్మన్ చేరుకుపల్లి బాలుకు సమాచారం అందజేశారు. వారి సూచన మేరకు ట్రస్ట్ బృందం వెంటనే స్పందించి సొంత ఖర్చులు వెచ్చించి అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. తన సొంత ఖర్చులు వెచ్చించి అంత్యయ క్రియలు చేసిన బాలుకు పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యురాలు చెరుకుపల్లి ప్రవళిక, పి.వేణు, కె.సైదులు, జి.చుక్కయ్య,సీతారాములు,గురవయ్య,కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠధామాల్లో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**–సర్పంచ్ శాంతి కిషన్ నాయక్**

**బయ్యారం,ప్రభాతవార్త,అక్టోబర్25:**



బయ్యారం మేజర్ గ్రామపంచాయతిలో బయ్యారం ఎస్సీ కాలనీ సమీపంలో,రంగాపురం కాకతీయనగర్ పరిధిలోని రెండు వైకుంతధామాల్లో ఉన్న బోర్లను సర్పంచ్ శాంతి కిషన్ నాయక్,పంచాయతీ సెక్రటరీ రాంబాబు ఆదివారం పరిశీలించి నీటి లభ్యతను తనిఖీ చేశారు. బోర్ల పనితీరును పరీక్షి ంచిన అనంతరం వాటికి మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉందని గుర్తించారు. రెండు బోర్లను పునరుద్ధరించి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ శాంతి కిషన్ నాయక్ తెలిపారు. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి,వైకుంతధామాలకు వచ్చే ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తి భావంతో మార్మోగిన హనుమాన్ చాలీసా

### ఘనంగా ముగిసిన విశ్వశాంతి హనుమత్ విరాట్ పారాయణం
### వెయ్యి మంది భక్తులతో 108 సార్లు సామూహిక పారాయణం..
### ఆధ్యాత్మిక శోభతో అలరించిన ఈకే విద్యాలయ ప్రాంగణం

**చుంచుపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**



భక్తి భావం వెల్లివిరిసింది.. హనుమాన్ నామస్మరణతో ప్రాంగణం మార్మోగింది.. విశ్వశాంతి, లోకకల్యాణాన్ని ఆకాంక్షిస్తూ







నిర్వహించిన విశ్వశాంతి హనుమత్ విరాట్ పారాయణం భక్తజనుల సమక్షంలో అత్యంత వైభవంగా, కన్నులపండువగా జరిగింది. హనుమత్ సేవా సమితి, మాస్టర్ ఈకే సర్వీస్ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈకే విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది భక్తులు పాల్గొని 108 సార్లు సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. భక్తుల సమష్టి ప్రార్థనలు, హనుమంతుని స్తుతిగానాలతో ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమానికి పెద్దముత్తేవి శ్రీకృష్ణాశ్రమ పీఠాధిపతి గౌరీకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచి, ఆధ్యాత్మికత, సంస్కారం, సత్ప్రవర్తన వంటి విలువలను చిన్ననాటి నుంచే అలవర్చాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు మనిషిలో ప్రశాంతతను పెంపొందించడంతోపాటు మానవీయ విలువలను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతముఖ్య అతిథిగా హాజరైన మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ ఇంతటి పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

సమాజంలో ఆధ్యాత్మిక చింతన, భక్తిభావం, సోదరభావం పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. ఇటువంటి సత్కార్యాలకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. హనుమాన్ చాలీసా పారాయణం ద్వారా భక్తులు ఆంజనేయస్వామి అనుగ్రహాన్ని



కోరుకుంటూ విశ్వశాంతి, సకల జనుల శ్రేయస్సు కోసం ప్రార్థించారు. సామూహిక పారాయణం భక్తులలో ఐక్యతా భావాన్ని పెంపొందించడంతోపాటు ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది. భక్తి, విశ్వాసం, సేవాభావం కలగలిసిన ఈ కార్యక్రమం పాల్గొన్న వారందరికీ ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది. ఆకట్టుకున్న నృత్య ప్రదర్శకార్యక్రమంలో శ్రీమతి పావని ప్రదర్శించిన నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. భక్తి భావాన్ని ప్రతిబింబించే ఆమె నృత్య ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది. కార్యక్రమానికి విచ్చేసిన పట్టణ ప్రముఖులు, భక్తులు పారాయణంలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి మురళి, కొత్వాల విమల, శ్రీనివాస్, నాగ సీతారాములు, డాక్టర్ నాగరాజు, డాక్టర్ శ్రీనివాసరావు తదితర పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. జూపూడి చిరంజీవిరావు, రవిచంద్ర, రవికాంత్‌తో పాటు హనుమత్ సేవా సమితి, మాస్టర్ ఈకే సర్వీస్ మిషన్ సభ్యులు కార్యక్రమ నిర్వహణను పర్యవేక్షించారు. భక్తి మార్గంలో సమాజ శ్రేయస్సు హనుమంతుని స్మరణతో మనోధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని విశ్వసించే భక్తులు పెద్ద సంఖ్యలో ఒకచోట చేరి సామూహిక పారాయణం చేయడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వ్యక్తిగత ఆధ్యాత్మిక సాధనను సామూహిక ప్రార్థనగా మలిచి, సమాజంలో శాంతి, ఐక్యత, సద్భావనలను పెంపొందించాలనే సందేశాన్ని ఈ విశ్వశాంతి హనుమత్ విరాట్ పారాయణం చాటిచెప్పింది. భక్తి, సేవ, మానవీయ విలువల సమ్మేళనంగా జరిగిన ఈ కార్యక్రమం భక్తుల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచింది.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

### కాంగ్రెస్ శ్రేణులతో పాటు అన్ని వర్గాల గ్రాడ్యుయేట్లు ముందుకు రావాలి: కొత్వాల

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులతో పాటు అన్ని వర్గాల పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పాల్వంచలోని నవభారత్ సెంటర్‌లో 33వ డివిజన్ కార్పొరేటర్ బానోత్ బాలునాయక్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ ఓటరు నమోదు కేంద్రాన్ని ఆయన సందర్శించి, నమోదు



ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ 2023 అక్టోబర్ 31వ తేదీ నాటికి పట్టభద్రులైన పాత, కొత్త ఓటర్లు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదుకు నవంబర్ 6 చివరి తేదీ అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నవభారత్ సెంటర్‌లోని 31, 32, 33, 48వ డివిజన్ల పట్టభద్రుల కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 33వ డివిజన్ కార్పొరేటర్ బానోత్ బాలునాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు, 48వ డివిజన్ కార్పొరేటర్ ధర్మసోత్ నరేష్, నాయకులు బానోత్ రాములు నాయక్, గుగులోత్ రవి, వీరస్వామి, కోకా నాయక్, సీతయ్య, ఇస్లావత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియా భవిష్యత్తును కాపాడాలి

**రుద్రంపూర్ అక్టోబర్ 25 ప్రభాతవార్త :**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతోపాటు, పెండింగ్‌లో ఉన్న సర్ఫేస్ కన్వర్షన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తగూడెంలోని శేషగిరి భవన్‌లో నిర్వహించిన ఏఐటీయూసీ ఏరియా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. వీకే కోల్‌మైన్‌లో పర్మినెంట్ కార్మికులతోనే బొగ్గు ఉత్పత్తి చేపట్టాలని, పీవీకే5 గనిలో జనరల్ అసిస్టెంట్లకు సీనియారిటీ ప్రకారం సర్ఫేస్ కన్వర్షన్ కల్పించాలని కోరారు. కొత్తగూడెం ఏరియా భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు రాంపురం, అనిశెట్టిపల్లి, పునుకుడుచిలుక ప్రాంతాల్లో గనుల ఏర్పాటుపై యాజమాన్యం దృష్టి సారించాలని సూచించారు. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని, కార్మికుల కోసం నివాస కాలనీలు నిర్మించాలని కోరారు. ఆర్‌ఎల్‌సీ చర్చల్లో అంగీకరించిన 24



డిమాండ్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శి జక్కుల గట్టయ్య, ఉపాధ్యక్షుడు కత్తర్ల రాములు తదితర నాయకులు పాల్గొన్నారు.




## పేద విద్యార్థులకు కమ్మ సేవా సంఘం ఆర్థిక సాయం



**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 25:**

మండలంలోని పేద కమ్మ విద్యార్థులకు హైదరాబాద్ అమీర్‌పేట కమ్మ సేవా సంఘం ఆర్థిక సహాయం అందించింది. జూలూరుపాడు మండల కమ్మ సేవా సమితి అందించిన వివరాల ఆధారంగా కాకర్ల, గుండ్లరేవు, అన్నారుపాడు, వెంగన్నపాలెం గ్రామాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు నలుగురికి, ఇంటర్మీడియట్ విద్యార్థి ఒకరికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.50 వేల విలువైన చెక్కులను అందజేశారు. జూలూరుపాడులోని ఆర్కే ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పోలుదాసు కృష్ణమూర్తి, దుద్దుకూరు నరసింహారావులు విద్యార్థులకు చెక్కులు అందించారు. తెలంగాణ రాష్ట్ర కమ్మ సంఘం ప్రచార కార్యదర్శి తాళ్లూరి సృజన్‌కుమార్ సహకారంతో ఈ సాయం అందినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో గుండెపిన్ని వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, చావా వెంకటేశ్వరరావు, గాదె కృష్ణయ్య, రాయపాటి వెంకటేశ్వర్లు, వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పంట నష్టాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత

### బిజెపి జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 25:**



వాతావరణ ప్రభావంతో పంటలు ఎండిపోతున్నా వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ఆరోపించారు. జూలూరుపాడులో ఆదివారం జరిగిన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల పంట నష్టాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పంటల బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయకపోవడంతో రైతులకు పంట నష్టపరిహారం అందడం లేదన్నారు. ఈ ఏడాది రైతులు తీవ్రంగా నష్టపోయినందున వ్యవసాయ రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని కోరారు. వ్యవసాయ కూలీలకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వృద్ధాప్య పింఛన్లను పెంచి కొత్త పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా అంశంలో కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు రాజకీయ ప్రయోజనాల కోసమేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, రామారావు, నున్న రమేష్, సిరిపురపు ప్రసాద్, నిమ్మటూరు రామారావు, సిరిపురపు గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి సస్పెండైన వ్యక్తి చిల్లర రాజకీయం తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు



కామేపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :

పార్టీ వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడుతూ,కాంగ్రె స్ పార్టీకి ద్రోహం చేసిన వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కామేపల్లి మండలం కెప్టెన్ బంజర కాంగ్రెస్ గ్రామ శాఖ తీవ్రస్థా యిలో ధ్వజమెత్తింది.స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ నాయకుల పేర్లను అక్రమం గా వాడుకుంటూ తప్పుడు ప్రచారాలతో ప్రజలను దారి మళ్లించేందుకు కుట్రలు ప న్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది.ఆదివారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షు డు షేక్ ఖాసిం ఆధ్వర్యంలో నాయకులు తౌడిశెట్టి భద్రయ్య, గుంపెనపల్లి నాగేశ్వరరావు,కేలోత్ గోపి తదితరులు మాట్లాడుతూ అసత్య ప్రచారం తీరును తీవ్రంగా ఖండించారు. అనంతరం వారు మాట్లాడుతూ “గతంలోనే పార్టీ విధివిధానాలకు విరుద్ధంగా ప్రవర్తించిన సదరు వ్యక్తిని పార్టీ నుంచి అధికారికంగా సస్పెండ్ చేసి, శాశ్వతంగా పక్కన పెట్టడం జరిగిందని,కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కృతుడైన ఆ వ్యక్తికి, గ్రామ కాంగ్రెస్ శాఖకు గానీ, మా నాయకు లకు గానీ ఎలాంటి సంబంధమూ లేదన్నారు. వెళ్లిపోయింది కేవలం ఆ ఒక్కడే అని ఇతర పార్టీల వ్యక్తుల పేర్లను కలుపుకొని, అబద్ధాలను ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఆపాదిస్తే చూస్తూ ఊరుకోబోం“ అని హెచ్చరించారు.గ్రామ ముఖ్య నాయకుల పేర్లను వాడుకుంటూ తప్పుడు వార్తలతో చిల్లర రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఇటు వంటి అసత్య ప్రచారాలను,గ్రామ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు ఎవరూ నమ్మవద్దని,ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

## రాష్ట్ర ఫుట్‌బాల్ పోటీలకు పరిశీలకుడిగా ప్రేమ్ కుమార్

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు బట్టు ప్రేమ్ కుమార్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు పరిశీలకుడిగా నియమితులయ్యారు. ఈ నెల 29 నుంచి 31 వరకు మేడ్చల్ జిల్లా కొండ్లకోయలో జరగనున్న 70వ రాష్ట్రస్థాయి అండర్14 బాలుర ఫుట్‌బాల్ పోటీలకు ఆయన పరిశీలకుడిగా వ్యవహరించనున్నారు. జాతీయ జట్టుకు క్రీడాకారుల ఎంపికలో కీలక పాత్ర పోషించనున్నారు. భద్రాద్రి జిల్లా నుంచి వరుసగా మూడోసారి ఈ అవకాశం దక్కడంపై జిల్లా విద్యాశాఖ అధికారి శంభు ప్రసాద్, జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శి బాప్సింగ్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పరంధామరెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

## యాదవుల ఐక్యతే లక్ష్యంగా అఖిల భారత యాదవ మహాసభ

### నవంబర్ 29న ఆత్మీయ సమ్మేళనం..

### అదే రోజు జిల్లా కమిటీ ప్రకటన

పాల్వంచ టౌన్, అక్టోబర్ 25 ప్రభాత వార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యాదవుల ఐక్యతను బలోపేతం చేసి, సంఘాన్ని క్షేత్రస్థాయిలో విస్తరించడమే లక్ష్యంగా అఖిల భారత యాదవ మహాసభ ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం పాల్వంచలోని ఆత్మలింగేశ్వర ఆలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చ శ్రీనివాసరావు యాదవ్, జిల్లా అధ్యక్షుడు కొడగాని పరమేష్ యాదవ్ హాజరయ్యారు.జిల్లాలోని 23 మండలాలకు చెందిన యాదవ పెద్దలు పాల్గొని, జిల్లా కమిటీ ఏర్పాటు, మండలాల వారీగా ప్రతినిధుల ఎంపికపై చర్చించారు. అన్ని మండలాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించేలా పేర్ల నమోదు ప్రక్రియ చేపట్టారు. సమావేశానికి హాజరుకాలేని యాదవ పెద్దలు జిల్లా కమిటీ ప్రతినిధులను ఫోన్ ద్వారా సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.నవంబర్ 29న యాదవ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి, అదే రోజు జిల్లా కమిటీని ప్రకటించనున్నట్లు వెల్లడించారు. యాదవులంతా ఐక్యంగా ఉంటూ సంఘం బలోపేతానికి సహకరించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. సమావేశానికి హాజరైన యాదవ పెద్దలకు వల్లపు యాకయ్య యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శ



తల్లాడ అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఇటీవల నూతనకల్లో మృతి చెందిన తోట శ్రీనివాసరావు షేక్ హుస్సేన్ కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రమర్శించారు ఆదివారం వారి గృహాలకు వెళ్లి చిత్రపటాలకు నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మండల అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి డి వెంకట్ లాల్ మాజీ సర్పంచులు తూము శ్రీనివాసరావు జి వి ఆర్ తదితరులు పాల్గొన్నారు

## తల్లాడ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి రాజీనామా

### త్వరలో జన సేన లో చేరేందుకు సిద్ధం?

తల్లాడ అక్టోబర్ 25 ప్రభాతవార్త



తల్లాడ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్ కుమార్ ఆ పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరేందుకు సిద్ధమవుతున్నారు గత వారం రోజు ల నుండి రాజీనామా చేస్తారని పుకార్లు రాగా ఆదివారం రాజీనామా చేశారు తల్లాడ మేజర్ పంచాయతీకి ఆయన సహ చరి వార్డ్ సభ్యురాలుగా విజయం సాధించారు కిరణ్ కుటుంబం మొదట్లో సిపిఎం పార్టీ లో క్రియాశీలకంగా పని చేయగా ఇటీవల బీజేపీ లో చేరి వార్డ్ సభ్యురాలుగా విజయం సాధించడంతో కిరణ్ కు గుర్తింపు లభించింది ఈ సందర్భంగా తనకు బిజెపిలో సహకరించిన నాయకులందరికి ధన్యవాదాలు తెలిపారు వ్యక్తిగత కారణాలవల్లే పార్టీకి రాజీనామా చేస్తున్నా నని తెలిపారు తప్ప ఏ పార్టీలో చేరేది వెల్లడించలేదు

## ప్రభుత్వ డ్రైవర్లకు కొత్త వాహనాలు కొనుగోలు చేయండి

### జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు డిమాండ్



తల్లాడ అక్టోబర్ 25 ప్రభాతవార్త

ప్రభుత్వ డ్రైవర్లు ఉన్నచోట వాహనాలు లేని వారికోసం కొనుగోలు చేసి డ్రైవర్లుగా నియమించాలని ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కే వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా డ్రైవర్ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బకాయిలు ఉన్న పి ఆర్ సి మరియు డిఏ బకాయిలు విడుదల చేయాలని టీజీ జేఏసీ ద్వారా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు ఇటీవల మృతి చెందిన డ్రైవర్ల సంఘం నాయకులు అభివృద్ధికి రెండు నిమిషాలు మోనం పాటించారు కార్యక్రమంలో హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ఎండి సలీం సొసైటీ ముఖ్య సలహాదారులు కే కోటేశ్వరరావు అసోసియేట్ అధ్యక్షుడు బి రామారావు జిల్లా కోశాధికారి ఎస్ వి ప్రసాద్ డివిజన్ అధ్యక్షుడు లింగంపల్లి గంగన్న గౌరవ సలహాదారు నరసింహారావు కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి వనమా శ్రీనివాసరావు భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు నాగరాజు ఆదినారాయణ పాల్గొన్నారు




## ఎర్రిపాలెం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

ఎర్రుపాలెం ప్రభాతవార్త



ఎర్రుపాలెం మండల నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా తోట సాంబశివరావు, కార్యదర్శిగా కోన రమేష్ ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యతతో పని చేయాలని పలువురు ఆకాంక్షించారు. ఎన్నికైన అధ్యక్షుడు, కార్యదర్శి తో పాటు కార్యవర్గ సభ్యులకు పలువురు జర్నలిస్టులు ప్రముఖులు మండల అన్ని పార్టీల అధ్యక్షులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జెమినీ వైరస్‌తో మిర్చి రైతుల గోస.

### అధిక ఉష్ణోగ్రతలతో పంటకు వైరస్ ముప్పు.

### . దిక్కుతోచని స్థితిలో రైతన్నలు

ముదిగొండ ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లాలో మిర్చి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధిక ఉష్ణోగ్రతల ప్రభావంతో మిర్చి పంటకు జెమినీ వైరస్ ముప్పు ఏర్పడటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వైరస్ సోకిన మొక్కలు దెబ్బతినడంతో పలువురు రైతులు పంటను తొలగించాల్సిన పరిస్థితి నెలకొంది. పెట్టుబడులు పెట్టి పంట సాగు చేసిన రైతులకు నష్టాలు తప్పేలా లేవు. మరోవైపు వానాకాలం సాగుపై ప్రతికూల ప్రభావాలు, పురుగుమందుల విక్రయాలు తగ్గడం వ్యవసాయ రంగంలో నెలకొన్న పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. పంటను కాపాడుకోవాలో, నష్టాలను ఎలా భరించాలో తెలియక రైతన్నలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి రైతులకు తగిన సూచనలు, సహాయం అందించాలని వారు కోరుతున్నారు.

## మండల వ్యాప్తంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓట్ల నమోదు



తల్లాడ అక్టోబర్ 25 ప్రభాతవార్త

వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఓట్లు నమోదుపై శ్రీకారం చుట్టారు ప్రతి గ్రామంలో ఓటు నమోదుపై కాంగ్రెస్ నాయకులు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారి వద్దకు వెళ్లి నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు ఆదివారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో అన్నారుగూడెం మిట్టపల్లి నూతనకల్ రన్నగ బంజారా మల్సూర్తండా గ్రామాల్లో నమోదుపై దృష్టి సారించారు ఈ కార్యక్రమంలో గోవిందు శ్రీనివాసరావు తుమ్మలపల్లి రమేష్ ఎల్లంకి వెంకటేశ్వర్లు మారెళ్ళ మల్లికార్జున్ తాళ్ల జోసెఫ్ జోసెఫ్ రంగమ్ బంజారా సర్పంచ్ దేవరపల్లి శీను తదితరులు పాల్గొన్నారు





# గుండ్లరేవు కాదు..

# బతుకు కడగండ్ల రేవు !!









**రోడ్ల కోసం దశాబ్దాలుగా ఎదురుచూపులు**

**వర్షం వస్తే చిత్తడిలోనే పయనం**

**వ్యవసాయానికి వెళ్లాలన్నా, పంటను ఇంటికి తీసుకురావాలన్నా అవస్థలే**

**శిథిలావస్థకు చేరిన వంతెన**

**ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయం**

**అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు లేక జనావాసాల్లోనే మురుగునీరు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 25:**
ఆ ఊరి పేరు గుండ్లరేవు.. కానీ అక్కడి ప్రజల బతుకు మాత్రం కడగండ్లమయం... మౌలిక సదుపాయాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న గిరిజన గ్రామాల ప్రజల దీనస్థితికి ఈ ప్రాంతం అద్దం పడుతోంది. మండల పరిధిలోని గుండ్లరేవు గ్రామ పంచాయతీ పరిధిలో గుండ్లరేవు, రాంపురం, ఎలకలొడ్డు గ్రామాలు ఉన్నాయి. ఈ మూడు గ్రామాల్లోనూ గిరిజనులే అధికంగా నివసిస్తున్నారు. వ్యవసాయం, వ్యవసాయ కూలీ పనులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న ఈ ప్రజలకు రహదారుల సౌకర్యం నేటికీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడం తీవ్ర ఇబ్బందులకు కారణమవుతోంది.

### అడుగడుగునా బురద.. ఆగిపోయిన జీవనం

గుండ్లరేవు నుంచి ఎలకలొడ్డు వైపు వెళ్లే మార్గం దాదాపు మూడున్నర కిలోమీటర్లు వర్షాకాలంలో అధ్వానంగా మారుతోంది. చినుకు పడితే చాలు.. రోడ్డు బురదమయమై కనీసం నడిచి వెళ్లేందుకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనుల కోసం ప్రతిరోజూ ఈ మార్గంలో రాకపోకలు సాగించే రైతులు, కూలీల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. పొలానికి వెళ్లాలన్నా.. ఎరువులు తీసుకెళ్లాలన్నా.. పండించిన పంటను ఇంటికి తీసుకురావాలన్నా రోడ్డు కష్టాలు వెంటాడుతున్నాయని ఆవేదన చెందుతున్నారు.

### 500 ఎకరాలకు రహదారి ఏది

ఈ ప్రాంత పరిసరాల్లో సుమారు 500 ఎకరాలకు పైగా వ్యవసాయ భూముల్లో పత్తి, మిర్చి, మొక్కజొన్న తదితర పంటలను సాగు చేస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. గుండ్లరేవు, రాంపురం, ఎలకలొడ్డుతో పాటు పుట్టకోట, అన్నారుపాడు, బచ్చలకోయగూడెం తదితర గ్రామాలకు చెందిన రైతుల వ్యవసాయ భూములు ఎక్కువ విస్తీర్ణంలో ఈ ప్రాంతంలోనే ఉన్నాయి. పంటల సాగు నుంచి కోత వరకు ప్రతి దశలోనూ రవాణా కీలకం. కానీ రహదారి పరిస్థితి సరిగా లేకపోవడంతో వ్యవసాయానికి పెట్టుబడి పెరుగుతోంది.. పంటను తరలించేందుకు అదనపు భారం పడుతోంది.. కూలీలకు రాకపోకలు కష్టమవుతున్నాయి. అన్ని విధాలుగా అవస్థలు పడాల్సి వస్తుందని జనం బాధను వ్యక్తం చేస్తున్నారు

### ఏళ్లుగా వినతులు.. ఆచరణ ఎక్కడ

గుండ్లరేవు నుంచి ఎలకలొడ్డు వైపు మూడున్నర కిలోమీటర్ల మేర నేరుగా తారు రోడ్డు నిర్మించాలని స్థానికులు ఎన్నో ఏళ్లుగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని పలుమార్లు కోరినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్తులు అంటున్నారు. "మా పిల్లలు, రైతులు, కూలీలు నిత్యం ఇదే దారిలో వెళ్లాలి. వర్షం వస్తే ఈ దారి మాకు దారిగానే ఉండదు. రోడ్డు ఎప్పుడు వస్తుందా అని ఏళ్లుగా ఎదురు చూస్తున్నాం" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### 40 ఏళ్లుగా ఇదే అవస్థ

గుండ్లరేవు నుంచి రాచబండ్ల వెళ్లే మార్గంలో వ్యవసాయ భూములకు వెళ్లే మరో రోడ్డు పరిస్థితి కూడా దయనీయంగానే ఉంది. దశాబ్దాలుగా ఇదే మార్గాన్ని ఉపయోగిస్తున్న రైతులు వర్షాకాలంలో పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల రైతుల కష్టానికి రవాణా సమస్య కూడా తోడవుతోంది. పంట పండించడం ఒక ఎత్తయితే.. దాన్ని సురక్షితంగా ఇంటికి చేర్చుకోవడం మరో ఎత్తుగా మారింది.

### జనావాసాల్లోనే మురుగునీరు

గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో పలుచోట్ల జనావాసాల మధ్య అంతర్గత రహదారులు, సైడ్ డ్రైనేజీలు లేకపోవడం మరో ప్రధాన సమస్యగా మారింది. వర్షం పడినప్పుడు ఇళ్ల మధ్య మురుగునీరు నిలిచిపోవడంతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. రోడ్డు లేదు.. డ్రైనేజీ లేదు.. పారిశుద్ధం లేదు.. అనే పరిస్థితుల్లో చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### 30 ఏళ్ల నాటి వంతెనకు ప్రమాద ఘంటికలు

గుండ్లరేవు గ్రామం సమీపంలోని పెద్దవాగుపై దశాబ్దాల క్రితం నిర్మించిన వంతెన ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. పాపకొల్లు అటవీ ప్రాంతంలోని ఎత్తైన ప్రాంతాల్లో కురిసే భారీ వర్షాలతో చిన్నచిన్న వాగులు, వంకల ద్వారా నీరు ప్రవహించి పెద్దవాగులోకి చేరుతుంది. భారీ వర్షాల సమయంలో వరద ఉధృతి పెరగడంతో వంతెనపై నుంచి నీరు ప్రవహించే పరిస్థితి ఏర్పడుతోంది. శిథిలమైన వంతెన ఎప్పుడు ప్రమాదానికి గురవుతుందోనన్న భయం స్థానికులను వెంటాడుతోంది. వంతెన నిర్మాణం పాతబడటంతో పాటు వరదల సమయంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. వంతెనకు మరమ్మతులు చేయడం లేదా కొత్త వంతెన నిర్మించడం అత్యవసరమని కోరుతున్నారు.

### పల్లెకు రోడ్డు.. రైతుకు భరోసా కావాలి

గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తేనే అక్కడి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. రహదారి అనేది కేవలం ప్రయాణానికి మాత్రమే కాదు..విద్యార్థికి పాఠశాలకు వెళ్లే దారి.. రోగికి ఆసుపత్రికి చేరే దారి.. రైతుకు పొలానికి వెళ్లే దారి.. పంటను మార్కెట్‌కు తీసుకెళ్లే దారి... అందుకే గుండ్ల రేవు, ఎలక లొడ్డు ప్రాంతానికి రహదారి సౌకర్యాన్ని ప్రాధాన్యతతో చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. గుండ్ల రేవు నుంచి ఎలకలొడ్డు వరకు తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని, వ్యవసాయ భూము లకు వెళ్లే రహదారులను అభివృద్ధి చేయాలని, గ్రామాల్లో అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా మార్చాలని, సైడ్ డ్రైనేజీలు నిర్మించాలని, శిథిలమైన వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మించాలని జిల్లా కలెక్టర్‌కు గిరిజన గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# భద్రాద్రిలో నేడు శబరి స్మృతి యాత్ర

**శ్రీరామ దర్శనంతో పునీతం కానున్న భక్తుల జన్మధన్యం**

**నేడు ప్రత్యేక పూజలు.. ఫలహార నైవేద్యాలు.. భక్తులకు ప్రసాద వితరణ**

**భద్రాచలం, అక్టోబర్ 25 (ప్రభాతవార్త):**
భక్తి భావానికి, గురుభక్తికి, శ్రీరామ నామ మహిమకు ప్రతీకగా నిలిచిన శబరి భక్తి స్మృతిని స్మరించుకుంటూ భద్రాద్రి పుణ్యక్షేత్రంలో సోమవారం శబరి స్మృతి యాత్ర నిర్వహించనున్నారు. దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వనవాస సమయంలో శ్రీరాముడిని దర్శించుకుని, ఆయనకు ఆతిథ్యం ఇచ్చి, మోక్షాన్ని పొందిన పరమ భక్తురాలు శబరి జీవితాన్ని స్మరించుకుంటూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించనున్నారు.

### భక్తి పారవశ్యంలో శబరి స్మరణ

రామాయణంలో శబరి పాత్ర భక్తికి, నిరీక్షణకు, నిష్కల్మషమైన ఆరాధనకు నిదర్శనంగా నిలుస్తుంది. శ్రీరాముడి రాక కోసం జీవితాంతం ఎదురుచూసిన శబరి, ఆయన దర్శనంతో తన జన్మను సార్థకం చేసుకుంది. ఆమె చూపిన భక్తిమార్గం తరతరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో శబరి స్మృతి యాత్ర ద్వారా శ్రీరాముని భక్తి వైభవాన్ని స్మరించుకోవడంతో పాటు ఆధ్యాత్మిక విలువలను ప్రజల్లో చాటిచెప్పనున్నారు.

### ప్రత్యేక పూజలు.. ఫలహార నైవేద్యాలు

శబరి స్మృతి యాత్ర సందర్భంగా ఈ నెల 26న సోమవారం శ్రీ సీతారామచంద్రస్వామివారికి వివిధ పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఫలహార నైవేద్యాలను సమర్పించి, స్వామివారి ఆశీస్సులు పొందనున్నారు. భక్తి ప్రపత్తులతో జరిగే ఈ కార్యక్రమంలో ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా పూజా కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.





### భక్తులకు ప్రసాద వితరణ

యాత్రలో పాల్గొనే భక్తులకు ప్రసాద వితరణ చేయనున్నారు. శ్రీరాముని కృపకు ప్రతీకగా ప్రసాదాన్ని స్వీకరించి భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందేలా కార్యక్రమాన్ని రూపొందించారు. స్వామివారి సన్నిధిలో జరిగే ఈ పూజా కార్యక్రమాలు భక్తుల్లో భక్తిభావాన్ని మరింత పెంపొందించనున్నాయి.

### రామనామ స్మరణతో ఆధ్యాత్మిక సందడి

శ్రీరామనామ స్మరణ, పూజలు, నైవేద్య సమర్పణలతో భద్రాద్రి క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొననుంది. శబరి భక్తి తత్వాన్ని స్మరించుకుంటూ శ్రీరామచంద్రస్వామివారి అనుగ్రహాన్ని పొందేందుకు భక్తులు ఈ యాత్రలో పాల్గొననున్నారు. భక్తి, విశ్వాసం, సేవాభావం సమ్మిళితమైన శబరి స్మృతి యాత్ర భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించనుంది.

### భక్తిభావంతో పాల్గొనాలని పిలుపు

శ్రీరామచంద్రస్వామివారి పట్ల అచంచల విశ్వాసంతో నిర్వహించే శబరి స్మృతి యాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని నిర్వాహకులు ఆకాంక్షిస్తున్నారు. ఇప్పటికే భద్రాచల పరిసర ప్రాంతాల్లోని అన్ని మండలాల నుండి అధిక సంఖ్యలో ఆదివాసి భక్తులు పాల్గొనడానికి వసతులు కల్పించారు. ఆదివారం కార్యనిర్వహణ అధికారి దామోదర్ ఆధ్వర్యంలో దేవస్థానం అధికారులను ఇన్చార్జిగా నియమిస్తూ ఆర్టీసీ బస్సులతో వెంకటాపురం, వాజేడు, చర్ల అంటే మండలాలకు చేరుకొని భక్తులను శబరిస్మృతి యాత్రలో పాల్గొనే విధంగా వసతులు కల్పిస్తున్నారు. శబరి భక్తి మార్గాన్ని స్మరించుకుంటూ శ్రీరామనామాన్ని జపించడం ద్వారా జీవితంలో ధర్మమార్గాన్ని అనుసరించాలనే సందేశాన్ని ఈ యాత్ర అందించనుంది.

# మేయర్ లక్ష్యంగా మున్నూరు కాపులు సన్నద్ధం

**మున్నూరు కాపు సమావేశంలో ఆర్‌జెసి కృష్ణ**



**ఖమ్మం అక్టోబర్ 25, ప్రభాతవార్త:**
ఖమ్మం మేయర్ పదవే లక్ష్యంగా మున్నూరు కాపులు సన్నద్ధం కావాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు, ఆర్ జె సి కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మంలోని ఆర్ జె సి కృష్ణ నివాసంలో ఆయన అధ్యక్ష తన కొండ దేవయ్య మున్నూరు కాపు సంఘ జిల్లా ముఖ్య నాయకులు తో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్ జె సి కృష్ణ మాట్లాడుతూ... మున్నూరు కాపులను ఐక్యం చేసి ఒక రాజకీయ శక్తిగా తయారవ్వాలని రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఇతర కులాలను కలుపుకొని మేయర్ లక్ష్యంగా ఎదగాలని అభిప్రాయపడ్డారు. శెట్టి రంగా రావు మాట్లాడుతూ అతి త్వరలో కొండా దేవయ్య మున్నూరు కాపు సంఘాన్ని విస్తృత పరుస్తామని తెలియజేశారు. మాజీ సుడా ఛైర్మన్ బచ్చు విజయకుమార్ మాట్లాడుతూ సంఘాన్ని నిర్మాణం జరగాలని, వ్యక్తి ఆరాధన మూడు కుటుంబాల పాలన తో మున్నూరు కాపుల చరిత్ర తెలియని వారు నడిపే సంస్థలాగా ఉండకూడదని అన్నారు. పొన్నం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మన సంఘాన్ని సేవా రంగంలో ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు. లక్కినేని సుధీర్ మాట్లాడుతూ.. పదేళ్లపాటు సంఘం నిర్వీర్యం చేశారని అన్నారు. రాపర్తి శరత్ మాట్లాడుతూ సంఘాన్ని ఖమ్మం పట్టణానికి పరిమితం కాకుండా జిల్లావ్యాప్తంగా విస్తృతపరచాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కనిశెట్టి నరసయ్య, సాగర్ ,పిన్ని కోటేశ్వరరావు, మాటేటి కిరణ్ ,లక్కినేని సుధీర్, శ్రీదేవి, పసుపులేటి నాగరాజు, ఎర్ర జ్ఞానేశ్, నాలం సతీష్ , గుండెపునేని రాజా, తాళ్లూరి రవి, మేకల శంకర్ బాబు, ఎండిఓ రవి, రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు వరప్రసాద్, మూలగుండ్ల శ్రీహరి, కనకం భద్రయ్య, రాగం శ్యామ్, వెన్న పండు శ్రీధర్, మూగల శ్రీను, రావూరి నరసింహారావు, ఉప్పు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినోతో తీవ్ర సంక్షోభం ప్రమాదం

**ప్రజలను అప్రమత్తం చేయాలి**

**సామాజిక సేవ దృక్పథంతో ప్రతి కార్యకర్త పని చేయాలి**

**విలేకరుల సమావేశంలో ఏ ఐ సి సి అబ్జర్వర్ ఖమ్మం క్లస్టర్ ఇంచార్జి వేగి వెంకటేష్**



**ఖమ్మం అక్టోబర్ 25, ప్రభాతవార్త:**
ప్రపంచ వ్యాప్తంగా ఎల్ నినో కారణంగా తీవ్ర సంక్షోభం ఏర్పడిందని ఇది ప్రకృతి వైపరీత్యం. దీనిపై గ్రామ గ్రామాన రైతులకు ప్రజలకు ఎల్ నినో పై అవగాహన కల్పించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని ప్రతి కార్యకర్త సామాజిక సేవా దృక్పథంతో ప్రజల్లోకి వెళ్లాలని ఏ పి సి సి ఉపాధ్యక్షులు, ఓట్ బచావో కార్యక్రమ ఏఐసిసి అబ్జర్వర్ ఖమ్మం క్లస్టర్ ఇంచార్జి వేగి వెంకటేష్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, సర్ కార్యక్రమ ఖమ్మం జిల్లా ఇంచార్జి దుద్దిళ్ళ శ్రీనుబాబు అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కాంగ్రెస్ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ల అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... కేంద్రంలోని మోదీ, అమిత్ షా, బిజెపి ప్రభుత్వం సర్ పేరుతో అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందని, బడుగు, బలహీన, గిరిజన వర్గాల ఓట్లను తొలగించేందుకు కుట్ర చేస్తోందన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని దీనిపై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇండియా కూటమితో కలిసి పోరాటం చేస్తున్నారని తెలియజేశారు. రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా నవంబర్ 1న ఢిల్లీ రాంలీలా మైదానంలో జరిగే భారీ ర్యాలీకి ఖమ్మం జిల్లా నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి ర్యాలీని జయప్రదం చేయాలని దిశా నిర్దేశం చేశారు.

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి సర్వోత్తం రెడ్డి గెలుపే లక్ష్యం. అందుకోసం ఓటర్ నమోదును వేగవంతం చేయాలని, జిల్లాలోని అనుబంధ సంఘాల అధ్యక్షులు, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ పట్టభద్రులను కలిసి ఓటు నమోదు చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా ఛైర్మన్ జిల్లా సర్ కో ఆర్డినేటర్ లు చక్కిలం రాజేశ్వరరావు, ద్రైదా రవీంద్ర, నాగ సీతారాములు, లోకేష్ యాదవ్ మధిర నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జిలు శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, టి పి సి సి ప్రధాన కార్యదర్శి పాలేరు నియోజకవర్గ ఇంచార్జి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయికుమార్, సయ్యద్ గౌస్,పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ ,కార్పొరేషన్ కమిటీ సభ్యులు కోసూరి ప్రసాద్, ఏలూరి శ్రీనివాస్,పాలకుర్తి నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కొణిజర్ల కేంద్రంలో..కమీషన్ల రాజ్యం..?

**లక్షకి వెయ్యి కమీషన్ ఇస్తేనే సరి..?**

**లేదంటే బరాబర్.. ఫైలు కదలదు...!**

**ప్రజలు, ప్రజా ప్రతినిధులు,నాయకులకు చుక్కలు చూపిస్తున్న వైనం..**

**అంతా మా ఇష్టమేనంటు చట్టానికి వక్ర భాష్యం..?**

**అధికారుల ఆదేశాలను సైతం బుట్టదాఖలు..!**

**తీరు మార్చుకోకపోతే, రోడ్డెక్కి నిరసన చేస్తామంటున్న ప్రజలు, ప్రజాప్రతినిధులు..**



**కొణిజర్ల, ప్రభాత వార్త:**
ప్రభుత్వాలైనా, పాలకులైనా, పాలనాధికారులైనా.. ప్రజల, బాగోగులు తీర్చేలా సేవలు అందిస్తూ మెరుగైన గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి పాటు పడడమే నిజమైన ప్రజా పాలన లక్ష్యం.. అందుకు ఓ ప్రక్కన ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అనేక ప్రజా సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతూ బంగారు బాటలు వేస్తుంటే.. మరో ప్రక్క అందులో పని చేస్తున్న కొందరు అధికారులు, సిబ్బంది తీరు చూస్తుంటే..అంది వచ్చిందే అదునన్నట్లు.. కాసుల కక్కుర్తికి అక్రమ మార్గాలు వేసుకొని పాతుకుపోతున్న దౌర్భాగ్యపు ఉదంతాలు ప్రస్తుత సమాజంలో వెలుగు చూస్తుండడం సమాజంలో ఈ మధ్య షరా మామూలైంది. అటువంటిదే మన కొణిజర్ల మండలంలోనూ దాపరించింది.వివరాల్లోకి వెళ్తే ఖమ్మం కలెక్టర్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న కొణిజర్ల కేంద్రంలో గల ఓ ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు అధికారులు,అధికారం ముసుగులో వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే వాస్తవమేననక తప్పదన్నట్లుంది..? మండల ప్రజలెవరైనా ఆ కార్యాలయానికి వెళ్లి ఏవైనా ధ్రువ పత్రాలు కావాలన్నా.. ముడుపులు చెల్లించాల్సిందే..?లేదంటే నెలలు తరబడి తిరగాల్సిందేనన్నట్లు వ్యవహరిస్తున్నారని, స్థానిక గ్రామాలకు చెందిన సర్పంచులదీ అదే గతి ప్రభుత్వం ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన పనులు కావాలంటే వక్కో లక్షకి 1000 రూపాయల చొప్పున కమీషన్ ఇస్తేనే సరి..?, లేదంటే ఫైలు పక్కన పెడుతున్నారని, అదేంటని ప్రశ్నిస్తే అంతా మా ఇష్టమేనంటూ చట్టానికి వక్ర భాష్యం చెబుతున్నారని ఆరోపిస్తూ తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇకపోతే స్థానిక అధికారులు తెచ్చే ఫైల్లకు సైతం కమీషన్లు ఇస్తేనే పని జరిగిద్ది , లేదంటే బరాబర్ ఫైల్ పక్కన పెడతామని హుకుం జారీ చేస్తుండడంతో రోజుల తరబడి మండల కార్యాలయానికి తిరగక తప్పని దుస్థితి వారికి సైతం దాపరించిందని లోలోపల ఆరోపిస్తూ వాపోతున్నారు. ఇలా మండల కేంద్రంలో పనిచేస్తున్న కొందరు అధికారులు, తమ అధికారం ముసుగులో సాగిస్తున్న అక్రమ కమీషన్ల కక్కుర్తి రాజ్యం వేళ్ళూనుకొని,అభివృద్ధికి ఆటంకంగా మారుతున్న దౌర్భాగ్యాన్ని, పలువురు ప్రజలు , నాయకులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి , తమ గోడెల్లబోసుకున్నారు. ఇట్టి విషయమై ఆ అధికారి, పెద్ద మనసుతో.. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని పిలిచి తక్షణమే తీరు మార్చుకొని, చేస్తున్న ఉద్యోగంలో విలువైన సేవలు అందించి, ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని హితవు పలికి, లేకుంటే చర్యలు తప్పవని మందలించి, దిశా నిర్దేశం చేసి, ఆదేశించారు.ఐనా కూడా వంకర చెట్టుకి కర్ర కట్టినా.. సాఫీ అయ్యేనా అన్నట్లు.. వారి ఆదేశాలు పెడచెవిన పెట్టి బుట్టదాఖలు చేసినారనేది కొసమెరుపు. దీనంతటికీ గల ప్రధాన కారణం సంవత్సరాల తరబడి ఒకే చోట విధులు నిర్వర్తిస్తూ పాతుకుపోవడం, స్థానిక నాయకులతో సత్సంబంధాలతో , లోపాయికారీ ఒప్పంద మార్గాలు వేసుకుంటూ, కమీషన్ల దందా సాగిస్తున్నారని, కనీసం సమయపాలన సైతం పాటించడం లేదని ప్రజలు విమర్శిస్తూ.. ఈ శాఖలోనే ఇట్లుంటే మిగతా శాఖల్లోనూ దొందూ.. దొందే అన్నట్టు వ్యవహారం జరుగుతుందా అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.? ఏది ఏమైనా ప్రజలకు మెరుగైన సేవలు అందించి వారి అభివృద్ధికి బంగారు బాటలు వేయవలసిన అధికారులే ఇలాంటి అక్రమాలకు ఒడిగడితే నిజమైన పేదలకు మేలు జరిగేదెప్పుడు, వారి బతుకులు బాగు చేసేదెవరని..? విమర్శిస్తూ ఇకనైనా తీరు మార్చుకొని ప్రజలు మెచ్చేలా సేవలు అందించాలని, లేకుంటే రోడ్డెక్కి బహిరంగ నిరసన చేపట్టడానికి వెనుకాడ బోమని , పలువురు మండల ప్రజలు, నాయకులు, హెచ్చరిస్తున్నారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కొత్తగూడెంలో సైకిల్ ర్యాలీ



**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు, టీజీఎస్పీ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కొత్తగూడెం రైల్వే స్టేషన్ సమీపం నుంచి పాత డిపో, పోస్ట్ ఆఫీస్ సర్కిల్ మీదుగా కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారి సేవలను ప్రజలకు తెలియజేయడం, పోలీసుల సేవలు మరియు త్యాగాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. దేశం, సమాజం, ప్రజల రక్షణ కోసం అమరవీరులు చేసిన త్యాగాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, టీజీఎస్పీ అసిస్టెంట్ కమాండెంట్లు రామకృష్ణారెడ్డి, రంజిత్ కుమార్, సీఐలు వెంకటేశ్వర్లు, ఇంద్రసేనారెడ్డి, జితేందర్, ఆర్ఐలు సుధాకర్, కృష్ణారావు, జి.వి. రామారావు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# అమరుల ఆశయాలను నెరవేర్చాలి

## మణుగూరు విద్యార్థి, రాజకీయ జేపీసీల నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 25:**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరుల మలిదశ ఉద్యమకారులను ఎలాంటి కాలయాపన చేయకుండా ప్రభుత్వం తక్షణమే గుర్తించాలని విద్యార్థి జేఏసీ కన్వీనర్ దుగ్యాల సుధాకర్, రాజకీయ జేఏసీ కన్వీనర్ వలసాల వెంకట రామారావు డిమాండ్ చేశారు. మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద గల తెలంగాణ విద్యార్థి అమరవీరుల స్థూప ఆవిష్కరణ జరిగి 16 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..1969 నుండి 2009 వరకు జరిగిన తొలి, మలిదశ ఉద్యమాల్లో వేలాది మంది విద్యార్థులు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. వారి త్యాగాలకు చిహ్నంగా 2010 అక్టోబర్ 25న ఏర్పాటు చేసిన ఈ స్థూపాన్ని ప్రజా గాయకుడు, ఉద్యమకారుడు గద్దర్ ఆవిష్కరించారని తెలిపారు. మలిదశ ఉద్యమంలో మణుగూరు ప్రాంతం ప్రత్యేక స్థానాన్ని నిలుపుకుందని, దీక్షలు,



ధర్నాలు, సకల జనుల సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు చురుగ్గా పాల్గొన్నారని పేర్కొన్నారు.

గత 12 ఏళ్లుగా ప్రభుత్వాలు ఉద్యమకారులను గుర్తించడంలో విఫలమయ్యాయని, ప్రస్తుతం ఏర్పాటైన కమిటీ త్వరగా నివేదిక ఇచ్చి ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు హెల్త్ కార్డులు, ఇంటి స్థలాలు, నిర్మాణ సహాయం అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

అలాగే స్థూపం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, పూల మొక్కలతో సుందరంగా తీర్చిదిద్దాలని సర్పంచ్ మాధవరావు, ఉప సర్పంచ్ సురేష్‌లను కోరారు. విద్యార్థి నాయకుడు జంపాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జేఏసీల నాయకులు అనిల్ కుమార్, దినేష్, రాబిన్, జీవి, సమ్మయ్య, శ్రీనివాస్, రుద్ర నాగరాజు, లాల్ మహమ్మద్, నాగూర్ మిరా, రమేష్, ఆర్.లక్ష్మీనారాయణ, రఘుపతి, జోషి, హుస్సేన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి.

**తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి**

**.కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లు.**

**పినపాక, ప్రభాత వార్త, అక్టోబర్ 25.**

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించేందుకు కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లు సూచించారు.ఏడూళ్ల బయ్యారం క్రాస్‌రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని,డిగ్రీ పూర్తి చేసిన యువతను గుర్తించి ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు సహకరించాలని నాయకులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు.నవంబర్ 6వ తేదీ వరకు ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు.అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా నాయకులు కృషి చేయాలని కోరారు. ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి తన వంతు సహకారం అందించాలని సూచించారు.మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీలలో ప్రస్తుత ఎండల ప్రభావం



ఎక్కువగా ఉన్న నేపథ్యంలో స్థానిక ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో తాగునీటి లభ్యతను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. గ్రామాభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారానికి స్థానిక ప్రజాప్రతినిధులు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎల్ నినో ప్రభావంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని తెలిపారు.రైతులకు అవసరమైన అవగాహన కల్పించేందుకు నాయకులు కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు,గ్రామాల్లో తాగునీటి సమస్యల నివారణ,రైతులకు అవగాహన కల్పించడం వంటి అంశాల్లో నాయకులు సమన్వయంతో పనిచేయాలని పేరం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తోలెం కళ్యాణి, డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడా రమేష్, దిశా కమిటీ సభ్యుడు, సర్పంచ్ మద్దెల సమ్మయ్య,సర్పంచులు వెంకటేష్,అలివేలు, బాబురావు,శివశంకర్, అనిత, ఉమామహేశ్వరి, స్వప్న,సుహాసిని, సింధు,నాగకుమారి, భవతి,చందర్రావు, ఉపసర్పంచులు రాజేష్,రామ్మోహన్, శిరీష,నవీన్,లెనిన్, సందీప్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుడు మృతి

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 25:**

అనారోగ్యంతో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుడు నాగెల్లి శ్రీను (42) ఆదివారం ఉదయం హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. కొండాపురం సీహెచ్‌పీలో బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న శ్రీను, శేషగిరినగర్‌లో నివాసముంటున్నారు. ఆయనకు భార్య భవాని, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పది రోజుల క్రితం తీవ్ర జ్వరానికి గురైన ఆయనను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మరణించారు.



ఈ సమాచారం తెలుసుకున్న ఇఫ్టు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ ఆధ్వర్యంలో నాయకులు, తోటి కార్మికులు శ్రీను భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంట్రాక్టర్ మురుగన్ శ్రీను భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించి, అంత్యక్రియల నిమిత్తం రూ 5,000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టు నాయకులు సంజీవరావు, సూపర్‌వైజర్లు, కాంట్రాక్ట్ కార్మికులు భూక్యా నగేష్, లక్ష్మీనారాయణ, తోడేటి భద్రం, జానయ్య, మందాడి నాగరాజు, కృష్ణ, నరసింహారావు, పి. రెడ్డి, టి. చలపతి, ఎం. రవి, బి. శివాజీ, ఇ. సతీష్, సీహెచ్. సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్‌పర్సన్ కళ్యాణికి ఘన సన్మానం.




**పినపాక, ప్రభాత వార్త, అక్టోబర్ 25.**

బూర్గంపహాడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్‌పర్సన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తోలెం కళ్యాణిని మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. రైతులకు మార్కెట్‌లో మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం తోలెం కళ్యాణి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కండక్టర్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- తెలంగాణ వర్కర్స్ యూనియన్ రీజనల్ కార్యదర్శి ఆర్విినేని కృష్ణ**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 25:**

ఆర్టీసీ బస్సులో ఆన్ డ్యూటీలో ఉన్న మహిళా కండక్టర్ ప్రవళికపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ వర్కర్స్ యూనియన్ ( టి డబ్ల్యూ యూ ) ఖమ్మం రీజినల్ కార్యదర్శి ఆర్విినేని కృష్ణ డిమాండ్ చేశారు. అశ్వాపురం మండలం మిట్టగూడెం గ్రామం వద్ద మణుగూరు డిపో బస్సులో ఓ మహిళా ప్రయాణికురాలు కండక్టర్ ప్రవళికను రన్నింగ్ బస్సులో నుంచి కిందకు తోసేయడంతో, బస్సు వెనుక చక్రం ఆమె కాళ్లపై నుంచి వెళ్లింది. ఈ ప్రమాదంలో ఒక కాలు విరగడంతో పాటు మరో కాలుకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108లో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మహాలక్ష్మి పథకం అమలులోకి వచ్చిన తర్వాత డ్రైవర్లు, కండక్టర్లపై దాడులు విపరీతంగా పెరిగాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంతో పాటు ఆర్టీసీ యాజమాన్యం స్పందించి కార్మికుల రక్షణకు కఠిన చట్టాలు తీసుకురావాలని, దాడులను అరికట్టేలా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. గాయపడిన ప్రవళికకు కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని, ఆమె పూర్తిగా కోలుకునే వరకు ఐఓడీ చెల్లించాలని కోరారు

# కాంగ్రెస్ పార్టీ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించండి

### ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

వైరా టౌన్ అక్టోబర్25 (ప్రభాతవార్త)

వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమం పై నియోజకవర్గస్థాయి పార్టీ నాయకులు బిఎల్ వో లతో. సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఖమ్మం జిల్లా టీపీసీసీ కోఆర్డినేటర్ జిల్లా ఇన్చార్జ్ దుద్దిల్ల శ్రీను బాబు, ఏఐసీసీ కోఆర్డినేటర్ వేగి వెంకటేష్, పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, టిపిసిసి అధికార ప్రతినిధి లోకేష్ యాదవ్, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ పట్ట బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలనీ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో క్లస్టర్ల వారీగా పట్టబద్రుల ఓటర్లను నమోదు చేయించాలనీ కోరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మాజీ మంత్రులు





స్వర్గీయ రామ్ రెడ్డి వెంకటరెడ్డి, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సర్వోత్తమ రెడ్డి పోటీ చేస్తున్నారని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సారధ్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. దేశంలో ఎల్ నినో ప్రభావం పై జరిగే ఇబ్బందుల గురించి ప్రజలకు తెలియజేయాలనీ నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. ఎల్నినో ప్రభావం వలన వ్యవసాయ రంగంపై నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పంటల సాగును తగ్గించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ట రంగారావు, జిల్లా నాయకులు బొర్రా రాజశేఖర్, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు అబ్బూరి నరహరి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు, జిల్లా అధికార ప్రతినిధి పమ్మి అశోక్, దాసరి దానియేలు, మండల అధ్యక్షులు శీలాం చంద్రశేఖర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు సీతారాములు, గ్రామ సర్పంచులు ఐదు మండలాల మండల అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించండి

### ముచ్చర్ల లో విజయవంతం గా బిఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశం

కామేపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా అర్హులైన పట్టభద్రు లందరినీ ఓటర్లుగా నమో దు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ చాద కిషన్ రెడ్డి, నియోజక వర్గ నాయకులు బానోత్ హరి సింగ్ నాయక్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఇప్పటి నుండే సైనికుల పని చేయాలని కోరారు. కామేప ల్లి మండలం ముచ్చర్ల గ్రామం లో గ్రామ శాఖ అధ్యక్షులు తూము బాబు నివాస గృహంలో ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికలపై నిర్వహించిన పార్టీ సన్నాహక సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు పై వారు దిశా నిర్దేశం చేశారు. అనంతరం మండల సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. మండల స్థాయిలో సమన్వయ



కమిటీ సభ్యులుగా అంతోటి అచ్చయ్య, మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, సామ మోహన్ రెడ్డి, మల్లెంపాటి శ్రీనివాసరావు, వడియాల కృష్ణారెడ్డి, కాట్రాల రాంబా బు, మూడు శ్రీను లను నియమించారు. ఈ సమావే శంలో సర్పంచ్ లు జాటోత్ జాయ్ లూసి, మాలోత్ కిషన్ నాయక్, ప్రసాద్ ఉప సర్పంచ్ గద్దం వెంకటేశ్వర్లు, సతకోటి హనుమంతరావు, ఆదూరి ప్రసాద్, చిప్పలపల్లి శ్రీనివాసరావు, రామకృష్ణ, కన్నమాల రాంబాబు, దుద్దుకూరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.

టేకులపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్ యూనియన్ (ఐఎఫ్టియు) రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు సారంగపాణి కోరారు టేకులపల్లి లో జరిగిన హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హమాలీ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రేట్లు పెంచాలని అదేవిధంగా ప్రభుత్వం సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షుడు బోడ మంచ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ



హమాలి పనిని నమ్ముకున్న కార్మికులు వయసు మీద పడినంక ప్రభుత్వం నుండి ఎలాంటి పింఛన్ సౌకర్యం లేకపోవడంతో వృద్ధాప్యంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు కావున హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని లేని యెడల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. హమాలి కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ హమాలీ నాయకులు, భూక్య బాలాజీ, బోడా మంచ దల్ సింగ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజనగళం తండాలో నిద్ర పోస్టల్ విడుదల

టేకులపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని నూతన గ్రామపంచాయతీ తండా అభివృద్ధి బోర్డ్ ఏర్పాటు చేయాలని డీమ్డ్ ప్రవేట్ యూనివర్సిటీలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్ కల్పించాలని పలు అంశంతో కూడిన డిమాండ్ల పైన యాత్ర



నిర్వహించే పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శివ నాయక్, ధరావత్ ప్రేమ్చంద్ నాయక్ కృష్ణ నాయక్, దల్ సింగ్ నాయక్, టేకులపల్లి సర్పంచ్ బోడ బాలునాయక్ పూజారి గణేష్ మహరాజ్, కిషోర్ సింగ్, రాందాస్ నాయక్, సేవాలాల్ సేన తండా పెద్దలు తదితరులు పాల్గొన్నారు




# పోచారంలో ఉచిత వైద్య శిబిరం.. 250 మందికి ఫిజియోథెరపీ చికిత్స



ఇల్లందు అర్బన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

పోచారం గ్రామంలో నిర్వహించిన ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. హైదరాబాద్ నుంచి వచ్చిన అనుభవజ్ఞులైన వైద్య బృందం సుమారు 250 మందికి ఉచితంగా చికిత్స అందించి, నొప్పుల నుంచి ఉపశమనం పొందేందుకు అవసరమైన వ్యాయామాలపై అవగాహన కల్పించింది. ఈ బృందంలో డాక్టర్ రాజారామ్ యాలమద్ది అమెరికాలో ఫిజియోథెరపీ విద్యను అభ్యసించి, అక్కడ పలువురికి వైద్య సేవలు అందించిన అనుభవంతో ప్రస్తుతం మన దేశంలో ప్రజలకు సేవలందిస్తున్నారు. శిబిరంలో మెడ, నడుము, మోకాళ్లు,



భుజాలు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి చికిత్స అందించడంతో పాటు, అవసరమైన వ్యాయామాలను ఉచితంగా నేర్పించారు. ఈ శిబిరాన్ని పోచారంతో పాటు సర్వే తండా, బోయి తండా, అమర్‌సింగ్ తండా, పోలారం, కొమరారం తండా, బాలు తండా, లక్ష్మీనారాయణ తండాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోచారం గ్రామ సర్పంచ్ భారతి శ్రీమన్ నాయక్, ఉపసర్పంచ్ పాపారావు, సేవా గిరిజన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బానోత్ జగదీష్ నాయక్, జాటోత్ శ్రీనివాస్ నాయక్, భూక్య అశోక్ నాయక్, ఎస్వీ కార్పెంటర్ కోటేశ్వరరావు, చోలేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ ఓటర్ నమోదు సహాయక కేంద్రం ప్రారంభం

కారేపల్లి అక్టోబర్ 25 ప్రభాతవార్త



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హత కలిగిన పట్టభద్రులు ఫారం 18 ద్వారా గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపూడి తిరుమల రావు కోరారు. మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో ఆదివారం ఎమ్మెల్సీ ఓటర్ నమోదు సహాయక కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత గుడిపూడి మాట్లాడుతూఅర్హులైన పట్టభద్రులు ఎన్నికల సంఘం ఓటర్ సర్వీస్ పోర్టల్ ద్వారా ఫారం 18 ను సమర్పించి తమ పేరును సంబంధిత గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు సమయంలో వ్యక్తిగత వివరాలు, చిరునామా, విద్యార్హత వివరాలతో పాటు అవసరమైన ధ్రువపత్రాలను స్పష్టంగా అప్‌లోడ్ చేయాలని తెలిపారు. దరఖాస్తును సబ్మిట్ చేసే ముందు నమోదు చేసిన వివరాలను మరోసారి పరిశీలించాలని, దరఖాస్తు అనంతరం వచ్చే ఎకనాలెడ్జ్మెంట్‌ను భద్రపరుచుకుని దరఖాస్తు స్థితిని పరిశీలించుకోవాలని సూచించారు. గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవడం ద్వారా అర్హులైన పట్టభద్రులు తమ ప్రజాస్వామ్య ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం పొందుతారు. అన్నారు. ఈ అవకాశాన్ని అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు నిర్లక్ష్యం చేయకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలి” అని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు సింగరేణి సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ ధారావత్ బీముడు కడియాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రమాదకరంగా మారినరహదారి మార్గం

### అడుగడుగునా గుంటలు ఆదమరిస్తే ఆసుపత్రి పాలే నరకయాతన అనుభవిస్తున్న వాహనదారులు

**కారేపల్లి అక్టోబర్ 25 ప్రభాతవార్త**

ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా మారిన సంబంధిత శాఖల అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్న తీరుకు నిదర్శనం ఎన్నో సంవత్సరాలుగా రహదారి మార్గం కు మరమ్మతులు





చేపట్టకపోవడంతో కంకర లేచిపోయి నేడు ప్రమాదకరంగా మారి వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు ఇది ఏజెన్సీ ప్రాంతాల రహదారి దుస్థితికి నిదర్శనం వివరాల్లోకెళ్తే సింగరేణి మండలం చీమలపాడు రేలకాయలపల్లి గ్రామాల మధ్య బీటీ రహదారి మార్గం అద్వాన్నంగా మారింది.30 కోట్ల రూపాయల వ్యయంతో తవిసబోడు గ్రామం వద్ద ఏర్పాటుచేసిన ఏకలవ్య పాఠశాలకు వెళ్లాలంటే అడుగడుగున అగచాట్లు పడాల్సిందే. వివిధ ప్రాంతాల నుంచి ఈ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం తల్లిదండ్రులు రావాలన్న తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. రహదారి నిర్మాణం సంవత్సరాల క్రితం పూర్తిచేసిన ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడం విస్మయం కలిగిస్తుంది. నూతన వాహనదారులు ఎవరైనా ఈ మార్గం గుండా వెళ్లాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ మార్గంలో అడుగడుగునా గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ఆదమరిస్తే ఆసుపత్రుల పాలు కావాల్సిందే.



ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారి మార్గానికి మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది

### ముగిసిన కోటమైసమ్మ జాతర

**కారేపల్లి అక్టోబర్ 25 ప్రభాతవార్త**

దసరా పండుగ రోజున ప్రారంభమైన కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మతల్లి జాతర ఆదివారం ముగిసింది. ఆరు రోజుల పాటి నిరంతరాయం సాగిన జాతరకు ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి కోటమైసమ్మ అమ్మవారిని దర్శించుకోవటంతో పాటు జాతరలో సందడిగా గడిపారు. జాతరలో సింగరేణి సీఐ ఎన్ సాగర్, ఎస్సై భైరు గోపీ ఆధ్వర్యంలో పోలీసులు నిరంతర భద్రత పర్యవేక్షణతో ఎలాంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. జాతర కు వచ్చే వాహనాలను






నియంత్రించటంలో పోలీసులు సఫలీకృతులైనారు. వైద్య సిబ్బంది సైతం పగలు సమయంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జాతరను కోటమైసమ్మ ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఈవో కే.వెంకటయ్య లు నిరంతరం పర్యవేక్షిస్తూ ఆలయానికి వచ్చే అతిథులను ఆహ్వానిస్తూ అందరి అభిమానాన్ని చూరగొన్నారు. జాతర విజయవంతం కావటంలో కృషి చేసిన పోలీసు, ఇతర ప్రభుత్వశాఖల అధికారులకు ఈవో, ఆలయ చైర్మన్ లు కృతజ్ఞతలు తెలిపారు. జాతర హుండీ లెక్కింపు దేవదాయశాఖా ఉన్నతాధికారుల సమక్షంలో 26వ తేదిన నిర్వహించటం జరుగుతుందని వారుతెలిపారు.

## ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన ఆదివాసీ విద్యార్థికి ఆర్థిక సహాయం

**వైరా అక్టోబర్ 26 (ప్రభాతవార్త)**

చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి, అమ్మమ్మ వద్ద ఉంటూ కూలి పనులు చేసుకుంటూ చదువుకున్న ఓ ఆదివాసీ విద్యార్థి పట్టుదలతో ఎంబీబీఎస్‌లో ప్రభుత్వ కోటాలో సీటు సాధించాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం టేకులగూడెంకు చెందిన నక్క సంతోష్ నీట్‌లో మంచి ర్యాంకు సాధించి కొడంగల్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రవేశం పొందాడు. విద్యాభ్యాసం కోసం ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న సంతోష్‌కు పలువురు దాతలు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామానికి చెందిన ఎన్నారై




కొండబోలు సురేష్ కుమార్ అందించిన ఆర్థిక సహకారంతో రూ.10 వేల నగదును ఆదివారం వైరా పట్టణ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థి సంతోష్‌కు అందజేశారు. వైరా పట్టణ ఎస్ఐ పుష్పాల రామారావు, విశ్రాంత అధ్యాపకులు బెజవాడ వీరభద్రరావుతో కలిసి ఈ నగదును అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పుష్పాల రామారావు మాట్లాడుతూ, మారుమూల ఆదివాసీ గూడెంలో జన్మించి, చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయినప్పటికీ సంతోష్ పట్టుదలతో చదువును కొనసాగించి నీట్‌లో మంచి ర్యాంకు సాధించి ప్రభుత్వ కోటాలో ఎంబీబీఎస్ సీటు పొందడం అభినందనీయమన్నారు. అతని విజయ ప్రస్థానం ఆదివాసీ విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు విద్యకు అడ్డంకి కాకూడదని, ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను దాతలు ప్రోత్సహించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సంతోష్ భవిష్యత్తులో వైద్యుడిగా ఎదిగి పేదలకు, ముఖ్యంగా గిరిజన ప్రాంత ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోండి

**వైరా టౌన్ అక్టోబర్ 25 (ప్రభాతవార్త)**

ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని వైరా మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, పట్టభద్రులు తమ అభిప్రాయాన్ని ఓటు ద్వారా తెలియజేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన పట్టభద్రులు నిర్ణీత గడువులోగా అవసరమైన ధ్రువపత్రాలతో తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసు కోవాలని సునీత ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల ఓదరూ ఈ ప్రక్రియపై అవగాహన పెంచుకొని, ఓటరు నమోదులో భాగస్వాములు కావాలని సునీత కోరారు.



### ఎంగేజ్మెంట్ వేడుకల్లో బిఆర్ఎస్ మైనారిటీ నేత

**కారేపల్లి అక్టోబర్ 25 ప్రభాతవార్త** మండల కేంద్రమైన కారేపల్లి పంచాయితీ ఐదో వార్డ్ నెంబర్ బేకరీ నిర్వాహకులు యాకుబ్ కూతురు సమీరా ఎంగేజ్మెంట్ వేడుకల్లో జిల్లా మైనారిటీ నాయకులు షేక్ గౌసిద్దీన్ ఆదివారం పాల్గొన్నారు ఆయనతోపాటు మైనార్టీ నాయకులుఎండి కలీలుల్లా ఖాన్ షేక్ మోసి తోహి ద్ అజారుద్దీన్ అబ్దుల్ వాహిద్ తదితరులు ఉన్నారు

### నారమ్మ మృతదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**కామేపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామం లో దిండు నారమ్మ (80) మృతి చెందడంతో ఆమె మృతదేహం పై గ్రామ పెద్దలు, బిఆర్ ఎస్ నాయకులు ఎలమద్ది అప్పారావు, జిల్లా నాయకు లు మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, మండల నాయకు లు ఆదూరి ప్రసాద్ ఆదివారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసోత్ కిసాన్, వసుమర్తి సత్యాలు, ధరావత్ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ వ్యవసాయ సదస్సులో తీర్థాల చిదంబర రావు

**కామేపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :**




కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన కామేపల్లి మాజీ సొసైటీ చైర్మన్ తీర్థాల చిదంబరావు అంతర్జాతీయ వ్యవసాయ సదస్సుకు రైతు ప్రతినిధిగా హాజరయ్యారు. గోవాలో జరిగిన 9వ,అంతర్జాతీయ సదస్సు (పీజీపీఆర్ ) కు రైతు ప్రతినిధిగా హాజరు కావడం జరిగింది.అంతర్జాతీయ వేదికపై ప్రాతినిధ్యం వహించే అవకాశం ముచ్చర్ల వాసికి దక్కడం హర్షనీయమని కామేపల్లి మండల రైతులు, గ్రామస్తులు,ప్రజా ప్రతినిధు లు,అధికారులు, ఉద్యోగు లు ఆదివారం పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకమైన గౌరవం, అరుదైన అవకాశం ప్రపంచ స్థాయి వ్యవసాయ సదస్సు కు తీర్థాల చిదంబర రావు హాజరు కావడం గర్వకార ణం అన్నారు.రైతుగా విశేష అనుభవం,రాజకీయ రంగం లో నాయకుడిగా ప్రజలకు సేవ చేసే తత్వం,సామాజిక సేవకుడిగా సమాజం పట్ల బాధ్యత ఈ అనుభవాలన్నీ ఆయనకు ఈ గొప్ప అవకా శాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాయి.ఈనెల 23, 24, 25 తేదీలలో గోవాలో జరిగిన అంతర్జాతీ య సదస్సులో పాల్గొనడం ద్వారా ముచ్చర్ల గ్రామానికి, ఖమ్మం జిల్లాకు,తెలంగాణ రాష్ట్రానికి ఆయన గుర్తింపు తీసుకువచ్చారన్నారు.

### వెంకటేశ్వర స్వామి సంత బహిరంగ వేలం.

**కారేపల్లి అక్టోబర్ 25 ప్రభాతవార్త**



సింగరేణి మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన సంత వేలం నవంబర్ 5వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు ఆదివారం తెలిపారు. కారేపల్లి లో మాట్లాడుతూ వేలంలో పాల్గొనేవారు ప్రాథమిక ధరావత్తు సొమ్ముగా రూ.50 వేల డీడీను నవంబర్ 3వ తేదీ లోపు సమర్పించాల్సి ఉంటుంది. నవంబర్ 5వ తేదీన ఆలయ పరిసరాల్లో వేలంపాట నిర్వహిస్తారన్నారు. సంత నిర్వహణ కాలపరిమితి ఒక సంవత్సరం అని, దేవస్థాన నిబంధనలకు లోబడి నిర్వహణ చేపట్టాలని పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**పట్టభద్రుల ఓటు నమోదు నుంచి పోలింగ్ వరకు అప్రమత్తంగా ఉండాలి**

**కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీర య్య**

కల్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవా ర్త





త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కల్లూరు బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు అయ్యేలా నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా క్షేత్రస్థాయిలో ప్రజలను కలుస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని సండ్ర వెంకటవీరయ్య విమర్శించారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగ నోటిఫికేషన్లు, మహిళలకు స్కూటీల పంపిణీ వంటి హామీలపై యువత, మహిళల్లో అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. రైతులకు సాగునీటి సమస్యలు, నాణ్యమైన విద్యుత్ కొరత, గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు కొనసాగుతున్నాయని విమర్శించారు. కళ్యాణలక్ష్మి పథకంతో పాటు తులం బంగారం హామీ అమలుపై కూడా ప్రజల్లో ప్రశ్నలు ఉన్నాయని అన్నారు. అభివృద్ధి పనులు మందగించాయని, సంక్షేమ పథకాల అమలులో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. రైతులు, యువత, నిరుద్యోగులు, మహిళలు ప్రభుత్వ తీరుపై అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. పెరిగిన నిత్యావసరాల ధరలు... ఉద్యోగులకు తప్పని ఇబ్బందులు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సండ్ర అన్నారు. బియ్యం ధరలు పెరగడం కుటుంబాల ఆర్థిక భారాన్ని మరింత పెంచుతోందని పేర్కొన్నారు. ఉద్యోగులకు రావాల్సి న ప్రయోజనాలు సకాలంలో అందకపోవడంతో వారు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సి న ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. పట్టభద్రుల ఓటే విజయానికి కీలకం... ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టభద్రులను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకోవాలని సండ్ర వెంకటవీరయ్య సూచించారు. అర్హులైన పట్టభద్రులు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించాలని, ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ హామీలు, నిరుద్యోగ సమస్యలు, ఉద్యోగుల ఇబ్బందులు, రైతుల కష్టాలు, పెరుగుతున్న ధరలు వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతీఒక్కరు సమష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్ పీ టీ సీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, డాక్టర్ లక్కినేని రఘు, పుర కౌన్సి లర్లు, పెదకంటి రామకృష్ణ, కనపర్తి శ్యామల రాజ్ కుమార్, ఇస్మాయిల్, ఇంతియాజ్, దార్ల నరసింహారావు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరు లక్షల కుటుంబ సంక్షేమ నిధి చెక్కు పంపిణీ -

పెనుబల్లి, అక్టోబరు 25, ప్రభాతవా ర్త



స్థానిక పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ వీఎం బంజర పాఠశాల ఆవరణలో టీఎస్ యూటీఎఫ్పె నుబల్లి మండల 13వ మహాసభలు వీరస్వామి అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల అకాల మరణం చెందిన ఉపాధ్యాయుడు స్వర్గీయ డి. వెంకటేశ్వరరావు కుటుంబానికి టీఎస్ యూటీఎఫ్ ఖికుటుంబ సహాయ నిధిఖి పథకం ద్వారా మంజూరైన రూ. 6,00,000 (ఆరు లక్షల రూపాయల) చెక్కును నాయకులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఉపాధ్యాయ కుటుంబాలకు భరోసా.. ఈ సందర్భంగా ఎఫ్ డబ్ల్యూ ఎస్ రాష్ట్ర బాధ్యులు చెన్నయ్య మాట్లాడుతూ... ఉపాధ్యాయ కుటుంబ సహాయ నిధి యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఉపాధ్యాయులందరూ ఈ పథకంలో సభ్యులుగా చేరి, మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి విజ్ఞప్తులు అండ్ డిమాండ్లు... ఉపాధ్యాయ మరియు విద్యా రంగ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ హామీ మేరకు సీపీఎస్ ను రద్దు చేసి, తెలంగాణ రెండవ పిఆర్ సి ని తక్షణమే అమలు చేయాన్నారు. పెండింగ్‌లో ఉన్న 4 డిఏ లను వెంటనే ప్రకటించాలని, నిలిచిపోయిన ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. రకరకాల పాఠశాలలు ఏర్పాటు చేయడం వల్ల ప్రభుత్వ విద్యావ్యవస్థ బలహీనపడుతోందని, ఉన్న ప్రభుత్వ పాఠశాలలకే అన్ని వసతులు కల్పించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డబ్ల్యూఎస్ రాష్ట్ర బాధ్యులు జైపాల్, జిల్లా కన్వీనర్ షరీఫ్, ఎంఈఓ కే. మోహన్ రావు, రాష్ట్ర మాజీ కార్యదర్శి బండి నరసింహారావు, జిల్లా పూర్వ కార్యదర్శి ఎం. నరసింహారావు, జిల్లా కార్యదర్శులు వి.వి. రామారావు, కే. నిర్మల కుమారి, డి. ఉమామహేశ్వర్ రెడ్డి, కే. విజయ్ కుమార్, ఆడిట్ కమిటీ సభ్యులు కే. వెంకటేశ్వర్లు, పూర్వ మండల అధ్యక్షులు ఎస్. వెంకటేశ్వర్ రెడ్డి, తాప్ర బాధ్యులు బాల నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, ఎన్. అరుణ, కే. రంగబాబు, కే. నాగేశ్వర్రావు, జి. హనుమంతు, ఎన్.హెచ్. ప్రసాద్, ఎం. రాము తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల, పసుమర్తి



కల్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవా ర్త

కల్లూరు మెయిన్ రోడ్డులోని వికెఆర్ కన్వెన్షన్ హాల్‌లో షేక్ ఆసిఫ్ అలీ - షేక్ అర్ఫియా ల వివాహ వేడుక వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు కూడా పాల్గొని నూతన దంపతులకు తమ హృదయ పూర్వక దీవెనలు అందజేశారు. ఈ వేడుకలో పలువురు ప్రజాప్రతినిధులు, ఇరువర్గాల కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మున్సిపాలిటీ కార్మికురాలి మృతి

కల్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవా ర్త



కల్లూరు లోని మునిసిపాలిటీ కార్మికురాలు ఖమ్మం పాటి లక్ష్మి (55) ఆదివారం మృతి చెందారు. ఆమె ఒంటరి మహిళ, ఆమె గతంలో పంచాయతీ కార్మికురాలిగా, ప్రస్తుతం మున్సి పాలిటీ కార్మికురాలిగా కొన్ని సంవత్స రాలుగా పనిచేస్తుంది. ఆమె గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సి పాలిటీ కార్మికులు సంతాపాన్ని సానుభూతిని నివాళులర్పించారు. జిల్లా ఏఐటియుసి కార్యదర్శి వేము రాంబాబు, మున్సి పాలిటీ యూనియన్ మండల అధ్యక్షులు ఊడల కృష్ణమూర్తి కార్యదర్శి వజేర్మియా కోశాధికారి ఖమ్మంపాటి ప్రకాష్, జవాన్లు జగదీష్ ,అర్జున్, అంజలి, కార్మికులు మరియమ్మ, కృష్ణవేణి ,, సావిత్రి ,మంగమ్మ తదితరులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధుల్లో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని పూర్తిస్థాయిలో ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.




## మండలంలో మంత్రి తుమ్మల సుడిగాలి పర్యటన



వేంసూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త.

పాత మిత్రులను పలకరిస్తూ, బాగున్నారా అని అడుగుతూ, ప్రజా సమస్యలు వింటూ బాధిత కుటుంబాలను పరామర్శిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం వేంసూరు మండలములో సుడిగాలి పర్యటన చేశారు. మర్లపాడు, కందుకూరు, దుద్దేపూడి గ్రామాల్లో పర్యటిస్తూ అక్కడికి వచ్చిన పాత మిత్రులతో సరదాగా మాట్లాడుతూ, వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుంటూ, ప్రజా సమస్యలను వింటూ తుమ్మల పర్యటన సాగింది. మర్లపాడు లో మృతి చెందిన బర్ల. పెద్ద పుల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. కందుకూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన గొర్ల రవి కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దుద్దుపూడి గ్రామంలో మట్టా పద్మావతి దశదినకర్మలో మంత్రి తుమ్మల పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు, మంత్రి వెంట ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల. సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర. చంద్రశేఖర్ రెడ్డి, జగన్ మోహన్ రావు, గొర్ల సంజీవరెడ్డి, పావని, శ్రీనివాస్ రెడ్డి, వైస్ సర్పంచ్ మందపాటి రాఘవరెడ్డి, బండి గురునాథ్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గోదావరి జలాల దయతోనే మంచి దిగుబడి వచ్చాయి..

**మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపిన హమాలీలు!**



కల్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవా ర్త

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం మధ్యాహ్నం కల్లూరు వెళ్తూ మార్గమధ్యంలో బోడుమల్లే వద్ద ధాన్యం కాటా వేస్తున్న హమాలీలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల అక్కడి హమాలీలతో మాట్లాడుతూ... “ఈ ప్రాంతంలో ధాన్యం దిగుబడి ఎలా ఉంది? మద్దతు ధర ఎంత లభిస్తోంది? వరి పంట సాగు పరిస్థితులు ఎలా ఉన్నాయి?“ అని ఆరా తీశారు. దీనికి హమాలీలు స్పందిస్తూ.. “రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ, మీ ముందు చూపుతో గోదావరి జలాలను విడుదల చేయడం వల్లే మా మండలంలో వరి సాగు సమృద్ధిగా జరిగింది. మీ దయతోనే ఈ ప్రాంతంలో వరి పంటకు ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా పంట చేతికి వచ్చింది. మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేం“ అని ఆనందంతో తెలియజేశారు. మార్గమధ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా కారు ఆపి, తమ వద్దకు వచ్చి సాదరంగా మాట్లాడటంతో ధాన్యం కాటా హమాలీల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.



## సంతాన వేణుగోపాలస్వామిని దర్శించుకున్న గౌరాకృష్ణ గురువులు కాకర్లలో ప్రత్యేక పూజలు.. భక్తులకు ఆధ్యాత్మిక సందేశం



జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 25:
మండల పరిధిలోని కాకర్ల గ్రామ సమీపంలో పాలగుట్టపై కొలువుదీరి ఉన్న శ్రీ రుక్మిణి సమేత సంతాన వేణుగోపాలస్వామిని కృష్ణాజిల్లాలోని ప్రసిద్ధ పెద్దముత్తెవి శ్రీకృష్ణాశ్రమానికి చెందిన శ్రీ గౌరాకృష్ణ గురువులు ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. పెద్దముత్తెవి శ్రీకృష్ణాశ్రమం కృష్ణా జిల్లాలో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి చెందింది. నామసంకీర్తన, ఆధ్యాత్మిక సాధన, గోసేవ, అన్నదానం వంటి సేవా కార్యక్రమాల ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తున్న ఆశ్రమంగా గుర్తింపు పొందింది. కాకర్లలోని సంతాన వేణుగోపాలస్వామి ఆలయానికి వచ్చిన గురువులకు ఆలయ అర్చకులు, నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. గురువుల దర్శనంతో ఆలయ ప్రాంగణంలో భక్తి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయ అర్చకులు ఆరుట్ల ఫణి రాజా చార్యులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అల్లాడి నరసింహారావు, భక్తులు ఉన్నారు.

## కళాకారులను సన్మానించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ



ఖమ్మం అక్టోబర్ 25 ప్రభాత వార్త:
కళాకారుల దినోత్సవమును పురస్కరించుకొని కళాకారులను సన్మానించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.అంబేద్కర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు నాగరాజు 35 మంది కళాకారులను సన్మానించినారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు లోకేష్ యాదవ్, బాలాజీ నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయి కుమార్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మూదుముంతల గంగరాజు యాదవ్, కొట్టే రాజశేఖర్, పాటి నర్సయ్య,వేల్పుల మురళి,మద్దినేని రమేష్,గుమ్మా రోశయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్బాల్కి మల్లెమడుగు విద్యార్థి ఎంపిక

ఖమ్మం అర్బన్, అక్టోబర్ 25(ప్రభాత వార్త )
రాష్ట్రస్థాయి ఫుట్బాల్ లో ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగు విద్యార్థి ఎంపిక అయ్యారని పాఠశాల పి డి బియ్యని కృష్ణయ్య తెలిపారు. శనివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగిన అండర్ 14 ఎస్జీఎఫ్ బాలుర ఫుట్బాల్ సెలక్షన్స్ లో పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లెమడుగు విద్యార్థి ఎస్ మురళి అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి ఫుట్బాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా టీం నుండి ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సాంబమూర్తి ,పిడి బియ్యని కృష్ణయ్య తెలియజేశారు. రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ జూనియర్ బాయ్స్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ క్రీడలు సన్ ఫ్లవర్ వేదిక్ స్కూల్ మేడ్చల్ మల్కాజిగిరిలో అక్టోబర్ 29 నుండి 30 వరకు జరగనున్నట్లు వారు తెలియజేశారు. రాష్ట్రస్థాయి ఫుట్బాల్ చంపియన్షిప్ పోటీలకు ఎంపికైన విద్యార్థి మురళిని మరియు పాఠశాల పిడి కృష్ణయ్యను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబమూర్తి అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు అలివేణి, గ్రామ పెద్దలు , ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.



## అయ్యప్పలకు అన్నదానం ప్రారంభం



నేలకొండపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :
నేలకొండపల్లి గ్రామం నందు అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదానం కార్యక్రమం ను ఆదివారం ప్రారంభించారు. మండల కేంద్రం లోని రుచి చికెన్ సెంటర్ యాజమాని భూక్యా ఉపేందర్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ను చేపట్టారు. అయ్యప్ప మాలధారణ భక్తులకు ప్రతీ రోజు 500 మంది కి పైగా భక్తులకు అన్నదానం చేసేలా కార్యచరణ ను చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా దాత ఉపేందర్ మాట్లాడుతూ అన్నదానం కోసం ప్రత్యేకంగా షెడ్డు ను నిర్మించినట్లు తెలిపారు. గతేడాది మాదిరిగానే 41 రోజుల పాటు అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదానం చేయనున్నట్లు తెలిపారు. కావునా భక్తులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప గురుస్వాములు భక్తులు పాల్గొన్నారు.

## కళాకారులకు సన్మానం



నేలకొండపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:
నేలకొండపల్లి మండలం లోని వివిధ రంగాల కళాకారులను నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ప్రపంచ కళాకారుల దినోత్సవం సందర్భంగా కళాకారులకు సన్మాన కార్యక్రమం ను నిర్వహించారు. చెరువుమాధారం గ్రామానికి చెందిన కళాకారులు ఏపూరి సత్యనారాయణ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ సామాజిక చైతన్యంతో పాటు సాంస్కృతిక చైతన్యం ను అందించే చిత్రకారులు, శిల్పులు, సకల కళాకారుల సేవలు మరవలేనివి అన్నారు. వారిని గౌరవించుకోవటం మన భాధ్యత అన్నారు. కళాకారుల కుంచె కు సాటి మరోకటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, పిట్టల సూరిబాబు, కాశంగి వెంకటేశ్వర్లు, మూడు రమేష్. కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దేవస్థాన ప్రాంగణంలో గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం

### మృతుడి వివరాలు తెలిసినవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలి

పాల్వంచ టౌన్, ప్రభాతవార్త:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేపీ జగన్నాధపురంలోని శ్రీ పెద్దమ్మతల్లి దేవస్థాన ప్రాంగణంలో ఆదివారం గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యమైంది. సుమారు 65 నుంచి 70 ఏళ్ల వయస్సు గల వ్యక్తి కొన్నేళ్లుగా ఆలయ ప్రాంగణంలో భిక్షాటన చేస్తూ జీవిస్తున్నట్లు దేవాదాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ మేకల నరసింహారావు తెలిపారు.వృద్ధుడు ఎండ తీవ్రత కారణంగా డీహైడ్రేషన్కు గురై లేదా సరైన ఆహారం అందక మృతి చెంది ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. మృతుడు నీలం రంగు ఫుల్హ్యాండ్ షర్ట్, ఆకుపచ్చనీలం రంగుల లుంగీ ధరించి ఉన్నాడని, సుమారు 5.7 అడుగుల ఎత్తు, చామనచాయ రంగు కలిగి ఉన్నాడని పేర్కొన్నారు. అతని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు, ఫోన్ నంబర్లు లభించలేదని తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచి, ఘటనపై పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.మృతుడి వివరాలు తెలిసినవారు సంప్రదించాల్సిన నంబర్లు:బి. సురేష్, ఎస్ఐ, పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్సెల్: 8712682053, 8712682054






## రక్తదాన శిబిరంను విజయవంతం చేయండి

నేలకొండపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:



రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను విజయవంతం చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ప్రజాసేవలో నిరంతరం పని చేసే నాయకుడు పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 28 న రక్తదాన శిబిరంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల వద్ద రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదానం, ప్రాణదానం అన్నారు. ప్రతీ ఒక్కరూ బాధ్యత గా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రైతులు అప్రమతంగా ఉండాలి

నేలకొండపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:



ప్రస్తుత పరిస్థితులలో రైతులు అప్రమతంగా ఉండాలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపినట్లు పేర్కొన్నారు. కావునా ప్రస్తుతం వరి కోతకు సిద్ధంగా ఉన్న రైతులు మరియు పత్తి ఏరటానికి సిద్ధంగా ఉన్న రైతులు ఈ రోజు నుంచి మంగళవారం లోపు పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. పత్తి, వరి రైతులు అప్రమతంగా ఉండి ప్రణాళిక చేసుకోవాలని చెప్పారు. రైతులు ప్రస్తుత పరిస్థితుల ను అర్థం చేసుకోవాలని చెప్పారు. వర్షాలు వలన రైతులు ఎవరూ కూడ నష్ట పోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ విషయం పై గ్రామాలలో రైతులను చైతన్యం చేయాలన్నారు.

### మంత్రి పొంగులేటి పర్యటన విజయవంతం చేయండి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెన్నపూసల

నేలకొండపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:



ఈనెల 26వ తేదీన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి మండలంలో పర్యటన చేయనున్నట్లు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. ఆదివారం నేలకొండ పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో వెన్నుపూసల సీతారా ములు మాట్లాడుతూ ఈ పర్యటనలో భాగంగా ఉదయం 10:00 గంటలకు నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రంలో అభివృద్ధి పనులకు భూమిపూజ. ఉదయం 10:30 గంటలకు అనాసాగరం నుంచి పమ్మి వరకు నిర్మించనున్న రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 10:45 గంటలకు భైరవునిపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన గుండపనేని కమలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించినట్లు తెలిపారు. ఉదయం 11:00 గంటలకు నేలకొండపల్లి రైతు వేదికలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ జరుగుతుందన్నారు. ఉదయం 11:30 గంటలకు నేలకొండపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన గోగినేని పుండరీకాక్షయ్య కుటుంబ సభ్యులను ప్రమర్శించినట్లు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, శ్రీనివాసరెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**అక్టోబర్ 28న అక్కడక్కడా అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం**

**రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి**

**ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి**

ఖమ్మం కలెక్టరేట్ అక్టోబర్25: (ప్రభాతవార్త)



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఖమ్మం జిల్లాలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత వాతావరణ శాఖ అక్టోబర్ 25న జారీ చేసిన వాతావరణ బులెటిన్ ప్రకారం ఈ నెల 27న జిల్లాలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 28న జిల్లాలో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలతో పాటు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిందని పేర్కొన్నారు. అక్టోబర్ 29న కూడా అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. వర్షాల నేపథ్యంలో రైతులు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:**

ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని, చెట్ల క్రింద, విద్యుత్ స్తంభాల సమీపంలో ఆశ్రయం పొందరాదని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలు, జిల్లా యంత్రాంగం జారీ చేసే సూచనలను ప్రజలు, రైతులు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అమెరికాలో పతకాల పంట

**భద్రాద్రి బిడ్డకు ఘన స్వాగతం!**

**74 ఏళ్ల వయసులో ప్రపంచ వేదికపై సత్తా**

భద్రాచలం, ప్రభాతవార్త:



అమెరికాలో జరిగిన ప్రపంచ పవర్లిఫ్టింగ్ పోటీల్లో భద్రాచలానికి చెందిన డి.వి. శంకర్రావు రెండు పతకాలు సాధించి స్వదేశానికి చేరుకున్నారు. ప్రపంచ క్లాసిక్ పవర్లిఫ్టింగ్‌లో కాంస్యం, ప్రపంచ ఎక్విప్డ్ పవర్లిఫ్టింగ్‌లో రజత పతకం సాధించి భారత కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పారు. 74 ఏళ్ల వయసులోనూ అసాధారణ క్రీడా ప్రతిభ కనబరిచి వయసు విజయానికి అడ్డంకి కాదని నిరూపించారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న శంకర్రావుకు ఆయన కోచ్ జి.వి. రామిరెడ్డి, కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సత్కరించడంతోపాటు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. శంకర్రావు విజయాల వెనుక ఆయన పట్టుదల, నిరంతర సాధనతోపాటు కోచ్ రామిరెడ్డి శిక్షణ, మార్గదర్శకత్వం కీలకంగా నిలిచాయని పలువురు అభినందించారు. అంతర్జాతీయ క్రీడా వేదికపై రెండు పతకాలతో భద్రాచలం ఖ్యాతిని చాటిన శంకర్రావు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.

## రాజుపేట కాలనీలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్



**58 వాహనాలు స్వాధీనం..**

**ట్రాఫిక్ ఉల్లంఘనలపై 150 కేసులు**

**రూ.36,390 జరిమానా విధింపు.. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం**

భద్రాచలం క్రైమ్, అక్టోబర్ 25 (ప్రభాతవార్త):





భద్రాచలం పట్టణంలో నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారు జామున రాజుపేట కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.

ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని 42 ద్విచక్ర వాహనాలు, 8 ఆటోలను, నంబర్ ప్లేట్లు లేని మరో 8 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మొత్తం 150 కేసులు నమోదు చేసి రూ.36,390 జరిమానా విధించారు.

**మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు**

కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా కాలనీవాసులతో మాట్లాడిన డీఎస్పీ అరుణ్ కుమార్.. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలు, అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి వినియోగానికి అలవాటుపడిన వారిని గుర్తించి డీఅడిక్షన్ కేంద్రాలకు తరలించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. కాలనీల్లో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

**ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి**

వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎస్పీ స్పష్టం చేశారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, యూపీఐ పిన్‌లను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని తెలిపారు. కాలనీల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ లక్ష్యంగా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు. ఈ తనిఖీల్లో సీఐ రాజు, వెంకటప్పయ్య, పోలీసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం పాల్గొన్నారు.



## భక్తుల రామనామ స్మరణతో మార్మోగిన గోదావరి తీరం

**పౌర్ణమి వేళ నదీమాతకు 21 సార్లు హారతి**

భద్రాచలం కల్చరల్, అక్టోబర్ 25(ప్రభాతవార్త):



ఆశ్వీజ మాస పౌర్ణమి సందర్భంగా భద్రాచలంలో గోదావరి నదీహారతి కార్యక్రమాన్ని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలో పురోహితుల వేదమంత్రాలు, భక్తుల జైశ్రీరామ్ నినాదాలు ఆధ్యాత్మిక శోభను నింపాయి. లోక కల్యాణం, ప్రజల ఆయురారోగ్య ఐశ్వర్యాలు, తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని ఆకాంక్షి స్తూ ప్రత్యేక పూజలు చేశారు. సీతారామచంద్రస్వామివారికి 12 సార్లు, గోదావరి మాతకు 21 సార్లు హారతులు సమర్పించారు. అంతకుముందు గణపతి పూజ, అష్టోత్తర శతనామార్చన, 108 సార్లు శ్రీరామ నామ భజన నిర్వహించారు. ప్రతి ఆదివారం జరిగే ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందాలని పురోహితుల సంఘం అధ్యక్షుడు రామవజ్జల రవికుమార్ పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపులో శాంతి మంత్ర పఠనం, ప్రసాద పంపిణీ చేపట్టారు. చిన్నారి కీర్తన నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## గిరిజన దర్బార్, ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

**ఐటీడీఏ పీవో రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ**

భద్రాచలం, అక్టోబర్ 25 (ప్రభాతవార్త):



భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో నేడు నిర్వహించనున్న గిరిజన దర్బార్, సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమాలకు అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ సూచించారు. ఆదివారం ఈ మేరకు వారు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. గిరిజనులు, ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను లిఖితపూర్వకంగా అందజేసి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంబంధిత ఐటీడీఏ యూనిట్ అధికారులు, డివిజన్ అధికారులు సోమవారం ఉదయం 10.30 గంటలకు భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లోని సమావేశ మందిరాలకు తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

**కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 26న సోమ వారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10 గంటలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని, ప్రజలు తమ సమస్యలపై లిఖితపూర్వక ఫిర్యాదులు సమర్పించాలని తెలిపారు. ఫిర్యాదులను స్వీకరించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంతో పాటు అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లోనూ ప్రజావాణి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# హరిహరసుతుడు శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి జీవిత చరిత్ర

## భక్తి..ధర్మం..త్యాగం..సమానత్వానికి ప్రతీక..
## దైవసంకల్పంతో జన్మించిన మణికంఠుడు.
## బరిమల శరణుఘోష..స్వామియే శరణం అయ్యప్ప

**ఏన్కూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**

భక్తి మార్గంలో నడిచే కోట్లాది మంది హృదయాల్లో కొలువై..ధర్మాన్ని ఆచరించడానికి..సత్యమార్గంలో పయనించ డానికి..సాటి మనిషిని గౌరవించడానికి స్ఫూర్తినిస్తున్న దైవం శ్రీమణికంఠుడు..శ్రీ శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి..క ఠినమైన దీక్ష..నిష్ఠతో కూడిన ఆరాధన..నామస్మరణ..సేవాభావం..ఇవన్నీ కలగలిసిన పవిత్ర ఆధ్యాత్మిక సంప్రదా యమే అయ్యప్ప స్వామి ఆరాధన..కేరళలోని పవిత్ర శబరిమల క్షేత్రంలో కొలువుదీరిన అయ్యప్ప స్వామిని దర్శిం చుకోవడం భక్తులకు కేవలం ఒక యాత్ర మాత్రమే కాదు..అది ఆత్మశుద్ధికి..మనోనిగ్రహానికి..ఆధ్యాత్మిక ఉన్నతికి దా రిచూపే పవిత్ర ప్రయాణం.దివ్య అవతారం..హరిహరుల పుత్రుడిగా మణికంఠుడు :హిందూ పురాణ సంప్రదాయం ప్రకారం..శ్రీమహావిష్ణువు మోహినీ రూపంలో ఉన్నప్పుడు పరమశివునితో దివ్య సం కల్పం ఏర్పడగా హరిహరసుతుడైన అయ్యప్ప స్వామి అవతరించారు.హరి అంటే విష్ణువు..హరుడు అంటే శివు




డు.ఈ ఇద్దరి దివ్య తత్త్వాల సమన్వయానికి ప్రతీకగా అయ్యప్ప స్వామిని హరిహరసుతుడిగా భక్తులు ఆరాధిస్తా రు.అయ్యప్ప స్వామి అవతార లక్ష్యం లోకకల్యాణం..దుష్టశక్తుల నిర్మూలన..ధర్మ పరిరక్షణగా పురాణ గాథలు తె లియజేస్తాయి.ఆయన దివ్య చరిత్రలోని ప్రతి ఘట్టం భక్తులకు ఒక ఆధ్యాత్మిక సందేశాన్ని అందిస్తుంది.పంబా నది తీరంలో దివ్య శిశువు :పురాణ గాథల ప్రకారం..పందళం రాజైన రాజశేఖరుడు ఒకరోజు వేటకు వెళ్లిన సమయంలో పంబా నది సమీపం లో దివ్య తేజస్సుతో ప్రకాశిస్తున్న ఒక శిశువును చూశాడు.

ఆ బాలుడి మెడలో మణులతో కూడిన గంట ఉండటం తో..రాజు అతనికి మణికంఠుడు అని నామకరణం చేశాడు.సంతానం లేని రాజు ఆ శిశువును దైవ ప్రసాదంగా భా వించి తన రాజభవనానికి తీసుకువచ్చి కుమారుడిగా పెంచాడు.రాజమాత కూడా మణికంఠుడిని ఎంతో ప్రేమతో పెంచింది.మణికంఠుడి రాకతో రాజ్యంలో ఆనందం వెల్లివిరిసింది.ఆయన సాధారణ బాలుడు కాదని..దైవాం శసం భూతుడని ప్రజలు విశ్వసించసాగారు.

**బాల్యంలోనే దైవత్వం.. జ్ఞానం.. ధైర్యం.. కరుణ :**

మణికంఠుడు చిన్నతనం నుంచే అసాధారణమైన ప్రతిభను ప్రదర్శిం చేవాడు.విద్యాభ్యాసంలో..యుద్ధ విద్యలలో.. ధర్మశాస్త్ర పరిజ్ఞానంలో ప్రావీణ్యం సంపాదించాడు.అంతేకాకుండా పేదల పట్ల దయ..బాధితుల పట్ల కరుణ..ప్రజల పట్ల సేవాభావాన్ని చూపేవాడు.అధికారం ఉన్నవారు ప్రజలను కాపాడాలనే ధర్మాన్ని ఆయన తన ప్రవర్తనతో చాటి చెప్పాడు.బలం అంటే ఇతరులను బాధించడం కాదని..బలహీనులను ఆదుకోవడమే నిజమైన శక్తి అని ఆయన జీ విత గాథ మనకు బోధిస్తుంది.మహిషి సంహారం..ధర్మ విజయానికి నిదర్శనం :పురాణ కథనం ప్రకారం..మహిషి అనే దుష్టశక్తి



దేవతలను..ఋషులను..ప్రజలను బాధించేది.ఆమె ఆగడాలకు అ డ్డుకట్ట వేయడానికి మణికంఠుడు దైవశక్తితో ముందుకు వచ్చాడు.భీకరమైన పోరాటం అనంతరం మహిషిని సం హరించి లోకానికి శాంతిని చేకూర్చాడని అయ్యప్ప స్వామి చరిత్ర వివరిస్తుంది.ఈ ఘట్టం చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుంది.మనిషిలోని అహంకారం..అసూయ..ద్వేషం..స్వార్థం వంటి దుర్గుణాలను జయిం చినప్పుడే నిజమైన ఆధ్యాత్మిక విజయం లభిస్తుందని ఈ గాథ మనకు గుర్తుచేస్తుంది.పులిపాల ఘట్టం.. దైవ మహిమకు నిదర్శనం :మణికంఠుడి జీవితంలో పులిపాల ఘట్టం అత్యంత ప్రసిద్ధమైనది.

పురాణ గాథ ప్రకారం..రాజమాత అనారోగ్యానికి గురైన సందర్భంలో పులిపాలు అవసరమని చెప్పడంతో మణికంఠుడు వాటిని తీసుకురావడానికి అడవికివెళ్లాడు. కొంత కాలం తర్వాత పులులపై స్వారీ చేస్తూ రాజభవనానికి తిరిగి వచ్చాడు.ఈ అద్భుత దృశ్యాన్ని చూసిన రాజు, ప్రజలు..ఆశ్చర్యచకితులయ్యారు.మణికంఠుడి దైవత్వాన్ని గుర్తించిన రాజు ఆయనకు నమస్కరించి తన భక్తిని చాటుకున్నాడని కథనం చెబుతుంది.ఈ ఘట్టం అయ్యప్ప స్వామి అపారమైన దైవశక్తిని..లోకరక్షకుడైన ఆయన మహిమను భక్తులకు తెలియజేస్తుంది.

**శబరిమల క్షేత్రం..భక్తుల ఆధ్యాత్మిక గమ్యం :**

తన అవతార లక్ష్యాన్ని నెరవేర్చిన అనంతరం మణికంఠుడు శబరిమలలో అయ్యప్ప స్వామిగా కొలువుదీరాడని భక్తుల విశ్వాసం.పందళం రాజు ప్రార్థనలతో అయ్యప్ప స్వామి ఆలయ సంప్రదాయాలు ఏర్పడ్డాయని పురాణగా థలు వివరిస్తాయి.పశ్చిమ కనుమల పచ్చని అరణ్యాల మధ్య..ప్రకృతి ఒడిలో వెలసిన శబరిమల క్షేత్రం భక్తులకు పవిత్రమైన ఆధ్యాత్మిక కేంద్రం.ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు స్వామి దర్శనం కోసం దీక్ష చేపట్టి..నియమ నిష్ఠలతో యాత్ర సాగిస్తారు.శబరిమల సన్నిధానంలో వినిపించే"స్వామియే శరణం అయ్యప్ప"అనే శరణుఘోష భ క్తుల హృదయాలను భక్తిరసంతో నింపుతుంది.41 రోజుల మండల దీక్ష.. ఆత్మశుద్ధికి మార్గం :అయ్యప్ప స్వామి ఆరాధనలో మండల దీక్షకు విశిష్టమైన స్థానం ఉంది.సాధారణంగా 41 రోజుల పాటు భక్తులు ని యమనిష్ఠలతో దీక్షను ఆచరిస్తారు.ఈ కాలంలో సాత్విక



ఆహారం..బ్రహ్మచర్యం..నిత్య పూజలు..భజనలు..నామ స్మ రణ..సేవాభావం..ఇంద్రియ నిగ్రహానికి ప్రాధాన్యం ఇస్తారు.నలుపు లేదా నీలం వంటి సంప్రదాయ వస్త్రాలు ధరిం చి..మెడలో తులసి లేదా రుద్రాక్ష మాల వేసుకుని స్వామి నామాన్ని జపిస్తారు.భక్తులు తమ దైనందిన జీవితంలో నూ క్రమశిక్షణ..వినయం..సహనాన్ని పాటించడానికి ప్రయత్నిస్తారు.దీక్ష అంటే కేవలం కొన్ని నియమాలను పాటిం చడం మాత్రమే కాదు.మనసులోని చెడు ఆలోచనలను తొలగించుకుని..మంచి మార్గంలో జీవించాలనే సంకల్పం. స్వామి సన్నిధికి వెళ్లే ముందు మన హృదయాన్ని పవిత్రం చేసుకోవడమే దీక్షలోని అంతరార్థం.ఇరుముడి..శరణాగతికి పవిత్ర చిహ్నం :అయ్యప్ప స్వామి యాత్రలో ఇరుముడికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.గురుస్వామి మార్గదర్శకత్వంలో ఇరుముడిని సి ద్ధం చేసుకుని భక్తులు శబరిమల యాత్రకు బయలుదేరుతారు.అందులో పూజకు అవసరమైన పవిత్ర వస్తువులు.. నెయ్యితో నింపిన కొబ్బరికాయ వంటి సంప్రదాయ సామగ్రి ఉంటాయి.ఇరుముడి ధరించి స్వామి సన్నిధికి చేరుకోవ డం భక్తులకు జీవితంలో మరపురాని ఆధ్యాత్మిక అనుభూతి...నెయ్యాభిషేకం ద్వారా భక్తులు తమ ఆరాధనను స మర్పిస్తారు.ఇరుముడి మనకు ఒక గొప్ప సందేశాన్ని అందిస్తుంది: భగవంతుని సన్నిధికి అహంకారాన్ని కాదు..విన యాన్ని తీసుకెళ్లాలి. కోరికలను మాత్రమే కాదు..మనసులోని భారాలను కూడా స్వామి పాదాల వద్ద సమర్పించా లి.పద్దెనిమిది పవిత్ర మెట్లు..ఆధ్యాత్మిక ఉన్నతికి ప్రతీక :శబరిమలలోని పవిత్రమైన పద్దెనిమిది మెట్లు భక్తుల ఆరాధనలో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉన్నాయి.ఇరుముడి తో వచ్చే భక్తులు సంప్రదాయ నియమాల ప్రకారం ఈ మెట్లను అధిరోహించి స్వామి దర్శనం చేసుకుంటారు.ఈ ప ద్దె నిమిది మెట్లకు వివిధ ఆధ్యాత్మిక వివరణలు..సంప్రదాయ విశేషాలు ఉన్నాయి ంచడం వంటి భావాలతో భక్తులు వీటిని అనుసంధానిస్తా రు.ప్రతి మెట్టు మనిషి ఆధ్యాత్మిక ప్రస్థానంలో ఒక అడుగుగా భావించవచ్చు.

స్వామి దర్శనం ద్వారా మనలోని అ జ్ఞానం తొలగి..జ్ఞానం..శాంతి, భక్తి పెంపొందాలని భక్తులు ప్రార్థిస్తారు.అయ్యప్ప స్వామి బోధించే సమానత్వం..ప్రతి భక్తుడూ స్వామియే :అయ్యప్ప భక్తి సంప్రదాయంలో ఒక విశిష్టమైన అంశం ఏమిటంటే..దీక్షలో ఉన్న భక్తులు ఒకరినొకరు"స్వామి" లేదా "మాలికాపురత్తమ్మ" వంటి సంప్రదాయ సంబోధనలతో గౌరవించడం.ఇది పరస్పర గౌరవం..వినయం..సోదర భావా నికి ప్రతీక.ధనికుడు..పేదవాడు అనే భేదం లేకుండా భక్తులంతా స్వామి సన్నిధిలో సమానమైన భక్తితో నిలబడాల ని ఈ సంప్రదాయం ప్రేరణనిస్తుంది

.సేవ..సహాయం..క్రమశిక్షణ..పరస్పర సహకారం యాత్రలో ముఖ్యమైన విలువ లుగా నిలుస్తాయి.భగవంతుని చేరుకునే మార్గంలో మనిషి గొప్పతనం అతని ఆస్తిలోనో..అధికారంలోనో ఉండదు. అతని మంచి మనసులో..నిస్వార్థ సేవలో..నిజాయితీలో ఉంటుందని అయ్యప్ప భక్తి సందేశం తెలియజేస్తుంది.స్వామి దర్శనం..భక్తుని జీవితంలో ఒక పవిత్ర అనుభూతి :శబరిమల యాత్రలోని ప్రతి అడుగు భక్తునికి ఒక అనుభవం.దీక్షలోని నియమాలు..భజనల్లోని భక్తి..యాత్రలోని స హనం..ఇతరులకు చేసే సేవ..ఇవన్నీ మనిషిని అంతర్గతంగా మార్చే సాధనలుగా నిలుస్తాయి.స్వామి దర్శనం పొం దినప్పుడు భక్తులు తమ కుటుంబ క్షేమం.. ఆరోగ్యం..సుఖశాంతులు..సమాజ అభివృద్ధి కోసం ప్రార్థిస్తారు.అయితే స్వామి అనుగ్రహాన్ని కోరుకోవడమే కాకుండా..మనం కూడా ధర్మబద్ధంగా జీవిస్తూ ఇతరులకు మేలు చేయాలనే సంకల్పం తీసుకోవడం నిజమైన భక్తి..భక్తి అంటే స్వామిని దర్శించడం మాత్రమే కాదు..స్వామి చూపిన ధర్మ మా ర్గంలో నడవడం కూడా.అయ్యప్ప స్వామి ఆధ్యాత్మిక సందేశం..మన జీవితాలకు మార్గదర్శనం :అయ్యప్ప స్వామి జీవిత గాథ మనకు ఎన్నో విలువైన సందేశాలను అందిస్తుంది..ధర్మం: ఎలాంటి పరిస్థితుల్లోనైనా న్యాయం..సత్యం వైపు నిలబడాలి..నిగ్రహం: మన కోరికలను అదుపులో ఉంచుకుని క్రమశిక్షణతో జీవించాలి..సే వ:అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడమే నిజమైన మానవత్వం..సమానత్వం: ప్రతి మనిషినీ గౌరవంతో చూడాలి..వినయం: ఎంతటి



స్థాయికి ఎదిగినా అహంకారానికి దూరంగా ఉండాలి..భక్తి: భగవంతునిపై విశ్వాసంతో పాటు మంచి పనులు చేయాలి..ఈ విలువలను మన జీవితాల్లో ఆచరించినప్పుడే అయ్యప్ప స్వామి ఆరాధనకు సంపూర్ణమైన అర్థం లభిస్తుంది.స్వామి శరణం..శరణాగతి మార్గం :శ్రీ అయ్యప్ప స్వామి జీవిత చరిత్ర భక్తి..త్యాగం..ధర్మం..సమానత్వం..ఆత్మనిగ్రహం వంటి మహోన్నత విలువల స మాహారం..పంబా నది తీరంలో దివ్య శిశువుగా దర్శనమిచ్చిన మణికంఠుడు.. మహిషి సంహారంతో ధర్మాన్నిస్థాపిం చి, శబరిమలలో భక్తుల ఆరాధ్య దైవంగా నిలిచాడని భక్తుల విశ్వాసం..అయ్యప్ప స్వామి నామస్మరణ మనసుకు ప్రశాంతతను..దీక్ష జీవితానికి క్రమశిక్షణను..సేవాభావం సమాజానికి మేలు చేసే స్ఫూర్తిని అందిస్తాయి.మన హృద యాల్లో భక్తి వెలుగులు నింపుకుని..మన కుటుంబాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని..సమాజంలో ఐక్యత పెం పొందాలని..ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో నడవాలని అయ్యప్ప స్వామిని ప్రార్థిద్దాం..ఏన్కూరు ప్రాంత ప్రజలకు..అ య్యప్ప స్వామి భక్తులందరికీ స్వామివారి ఆశీస్సులు కలగాలని ఆకాంక్షిస్తూ..స్వామియే శరణం అయ్య!ప్పహరిహా రసుతా శరణం అయ్య!ప్ప..ధర్మశాస్తా శరణం అయ్య!ప్ప.